R. No. M. 3152.

12 పేజీలు అరణా

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిపక్క రు చదువు కోవాలె, ఆనాడు—

జమీన్ రైతు

లోకానికి అన్నం పెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

—

పల్లెల్లో ప్రకటన లందింపాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 29—10—37. | సంచిక 43

* ప్రత్యేక ఆంధ్రరాష్ట్రానికి ఆంధ్ర ప్రముఖుల గర్జనలు. *

25 తేదిన బెజవాడలో శ్రీయుత కె. కోటిరెడ్డి యం. యల్. ఏ. గారధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభలో ఆంధ్రరాష్ట్రనిర్మాణమును గురించి ఆంధ్రప్రముఖులు తెల్పిన అభిప్రాయములు క్రింద తెలుపబడినవి.

చల్లపల్లి రాజాగారి ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము.

నిన్నటేడు ప్రత్యేకరాష్ట్ర నిర్మాణము.కు ప్రయత్నించిన ఉత్కళసోదరుల యత్నమీడేరినది. కర్నాటక రాష్ట్ర విభజనకూడ త్వరలో జరుగవచ్చును. ఆంధ్రుల యలజడి అరణ్యరోదనముగ ఉండవలసినదేనా? కాని ఇతర జాతులకు దాస్యము చేయు దురదృష్టము మనకు తొలగుటులలేదు.

దాదాపు 75 వేల చదరపుమైళ్ల విస్తీర్ణముకలిగి, 2½ కోట్ల జనసంఖ్యతో సాలుకు ఏడుకోట్ల రూపాయల ఆదాయమునిచ్చు తెలుగుజిల్లాలు ప్రత్యేకరాష్ట్రముగ నేర్పడిన ఉత్కళరాష్ట్రమునకు తీసిపోజాలదు. ఐకమత్యము లేకపోవుటయే ఆంధ్రజాతి దౌర్భాగ్యమని చెప్పకతప్పదు.

కే. కోటిరెడ్డిగారు

ఎన్నిరో సంవత్సరముల క్రితము ఆంధ్రోద్యమము ప్రారంభమయినను మన వెనుక ప్రారంభించిన ఓఢ్రులు ప్రత్యేక రాష్ట్రమును పొందగా కన్నడులు ప్రత్యేకరాష్ట్రాన్ని పొందబోతుండగా మనముమాత్రం యథాప్రకారం వున్నాము.

ప్రత్యేకరాష్ట్రము యేర్పడిన రాజకీయముగను సాంఘికముగను, మరి ఇతరవిధములను ఆంధ్రులకు గొప్పలాభములు కల్గును.

ప్రజల ఆశయములు, అభిప్రాయములు పట్టి ప్రభుత్వం జరుగవలెనంటే ప్రభుత్వ విషయములందు ప్రజలు ఎక్కువశ్రద్ధ వహించవలెనంటే శాసనసభలో చర్చలు మాతృభాషలోనే జరుగవలెను. భాషాప్రయుక్తరాష్ట్రము లేర్పడినగాని ఈ విధమున సామాన్యప్రజలు గ్రహింపగల భాషలో శాసనసభా చర్చలు జరుపుటకు అవకాశముండదు.

ఆ కారానికి రాగానే అభిప్రాయాలు మార్చుకోవడ మనేది అగుచున్నది. సామాన్యప్రజల ఆదరణ పొందవలసి వచ్చినప్పుడు వుండే అభిప్రాయాలు వేరుగ వుంటున్నవి. ఒకమాత్రం న్యాయమైనదైతే అధికారం రాగానే అభిప్రాయం ఎందులకు మార్చుకోవలెనో తెలియకున్నది.

ఆంధ్ర రాష్ట్రం లేనందున ప్రజలు ఎన్నిరో చిక్కులను బాధలను అనుభవించుచున్నారు. ఆంధ్రరాష్ట్రమేర్పడిన ఈచిక్కులు తొలగిపోగలవు.

ప్రాజక్టుల నిర్ణయమప్పుడు ఆంధ్రదేశం వెనుకబడిపోవుచున్నది. మననదుల నీటిని అరికట్టి వ్యవసాయానికి ఉపయోగిస్తే మనదేశంలో దరిద్రముండదు, ఇందుకు ప్రత్యేకరాష్ట్రం అవసరం.

ఆంధ్రులు వ్యక్తిత్వం, పారమ్పర్యం, కళలు సమగ్రంగా వృద్ధికావాలంటే ప్రత్యేకరాష్ట్రం అవసరము.

టి. ఎన్. రామకృష్ణారెడ్డిగారి రజతోత్సవ అధ్యక్షోపన్యాసము.

1916 సం॥ జరిగిన జాతీయ మహాసభలో భాషాప్రయుక్త రాష్ట్రవాదము న్యాయసమ్మతము, చట్టసమ్మతమని చర్చింపబడి, ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచుకొనుటకు అర్హతస్థానములభించెను. ఇంపీరియల్ కౌన్సిలులో కూడ రాష్ట్ర తీర్మానము ఉపపాదింపబడి సభతరఫున ఇంగ్లండునకు కూడ ఒకరాయబారము పంపబడెను. మాంట్ ఫర్డ్ నివేదికలో భాషాప్రయుక్త రాష్ట్ర వాంఛ న్యాయమని అంగీకరింపబడెను ఈ తీర్మానమే 1922, 1927 సం॥లో భారతశాసనసభలోను ఏకగ్రీవముగ అంగీకరింపబడెను. తరువాత సైమన్ కమీషన్ వారు తమ నివేదికలోకూడచేర్చిరి. నెహ్రూనివేదికలో కూడ ఈసమస్య ప్రాముఖ్యతవహించెను. ఇంత ప్రధానమైన సమస్య మద్రాసు ప్రభుత్వంవారి ఉదాసీనతవలన వెనుకబడిపోయెను. ఉద్యమకారకులైననాయకులు విశేషంగా భారతస్వాతంత్ర్య ఉద్యమమందే నిమగ్నులై యుండుటవలన యీ పరిస్థితు లేర్పడినవి. ఇటీవల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు కొంత ప్రత్యేకశ్రద్ధ వహించి అణగిపోయివుండిన ఆందోళనను మరల లేవదీసిరి.

రాష్ట్రసంపాదనోద్యమంలో రాయలసీమ వారికి విరసనభావములు ఏర్పడియుండెను. నేడు వారికి తగిన హామీయిచ్చి మరల్చుకొనవలసియున్నది.

డా॥ పట్టాభి సీతారామయ్యగారు.

ఆంధ్రరాష్ట్ర తీర్మానమును వుపపాదించుచు ఇటుల తెల్పిరి:—

25 సంవత్సరాల ఫలితంగ నిర్మింపబడిన ఈఆంధ్ర రాష్ట్ర సౌధంలోకొన్నిలోపాలున్నాయి. రాయలసీమ సోదరులలో కొంతమంది అనుమానాలు, భయాలు తెలుపుచున్నారు. వారిభయాలను తొలగించి, వారికి తృప్తికలుగచేసి వారిసంపూర్ణాధికారం పొందడం మనవిధియైయున్నది అన్నదమ్ములు తగవులాడుకొని తమయింటిని నాయాదిపరము చేయకూడదు. రాయలసీమలో 4 జిల్లాల కన్న విద్య, సంపద తక్కువగనుండుటచేత మనము వారి కోరికలన్నిటిని అంగీకరించడం సరియైనపద్ధతి రాయలసీమ ఆంధ్రదేశంలో ఒక భాగమైయున్నది, వారిసంపూర్ణ సహకారం లేనిదే మనకోరిక సిద్ధించదు.

మన కాంగ్రెసుమంత్రులు ప్రత్యేకరాష్ట్ర నిర్మాణవిషయమై విముఖత్వము చూపుచున్నారు. కాని పాపం మనము వారిని ఏమి అనకూడదు. వారు అత్తగారింటిలో కాపురముచేస్తున్నవారివలె నున్నారు. వారికి 9 మంది సవతులున్నారు. 8 మంది అత్తలున్నారు (కార్యదర్శులు) 12 మంది ఆడబిడ్డలున్నారు (డిపార్టుమెంటు అధికారులు) అంతేగాక అత్తగారింటికెట్టు యేయిల్లునుకూడ పుట్టింటిలో చెప్పరు. కాబట్టి వారు కోరుమాటుకొని అవిధంగా వుండవలసివచ్చింది.

శేషభాగము 7 వ పేజీలో చూడుము.

«తమిళ సోదరాభ్యుదయార్థే ఆంధ్రరాష్ట్ర విభాగాభ్యర్థనం నాంగీకారయతి»

—ఇతి శ్రీమాన్ రాజగోపాలాచార్య ప్రణీతః



అమృత పంపకం.

మోహిని:—

ఆంధ్రులారా! అల్లరి చేయకండి; ఓపికతో వేచియుండండి!

ఆంధ్రులు:—

ఆకలితో చచ్చిపోతుంటే ఇంకా ఏం ఓపికమ్మా! మా తమిళ సోదరుల కడుపులు పెంచే నిమిత్తం మా కడుపులు కాల్చుకోమంటావా? ఆహా! ఎటువంటి శాంతమమ్మా!!

రంధ్రాన్వేషి:

ఒక పత్రికావిలేకరి - వానలుజ్యోస్యం - హిట్లర్ హనుమచ్ఛాస్త్రి - సంస్కృతపాఠశాల గోల -

విలేకరి:

ఎంత నమ్మగినమాటలు పత్రికలకు పంపితే అంత గొప్ప విలేకరని అమెరికాలో లెక్కంట! మన పూని మెయిల్ వార్తాహరుడు గొప్పగా చదువుకొన్నవాడుగాబట్టి ఎన్నదగినవున్నాడు. ఆంధ్రపత్రిక సంబరుడు మాట్లాడినా వ్రాసినా ఆయనకే అర్థం గాదు కాబట్టి (ఇద్దరు వీరు అన్నట్లు జహాను వృద్ధిపొందినట్లు సర్వతోముఖ వికాసాన్ని పొందినారు.) ఎంత గారి రామేశ్వర మహిమ కథలు అల్లినా ఆ అన్యాకంటే యీ బుచ్చన కొంత మెరుగు.

రైవ్యవాధక గారు మనజిల్లాలో జస్టిసుపక్షం పారిపెట్టబడినా అపమాధి నారాధించే భక్తుడు. కాంగ్రెసువుగూర్చి తెలిసి కొంత-తెలియక కొంత అపార్థపు వ్రాతలే వ్రాస్తాడు. జస్టిస్ వారిత వారికి చూపి భూలుపిండెలతో పంపుతాడు. కర్త వ్యాది చేయుడం జిజ్ఞాసప్రకృతికైన మానవుని స్వభావం కాబట్టి- బ్రాహ్మణులు కట్టన్న గుడిలోకి వీరు పోతారు. ఇది వ్యక్తిగతమైనసంగతి మనకెందుకు లేండి!

ఆంధ్రపత్రికవారు పాణకా వీరారెడ్డిగారు చనిపోతే సతీవులు ఇంకొకరిని వార్తలో చంపినారు. ఇక మెయిల్ వారు మొన్న బాట్లీవాలా మూర్తులూరుపోయి మెయిలెక్కిగాడని వ్రాశారు. ఎంతటి భూగోళశాస్త్ర పరిజ్ఞానము! రంధను గూడను (మరణించుటకు- "రంధ గూడ తేనం గురాయు రాహుత్తుండు కస్తూరికేరాజా ప్రస్తుతింతు!" అని కవిసార్వభౌము శ్రీనాథప్రయోగము) బెంగుళూరునుండి పయనమైన వెంకటగిరి మహారాజాగారి శవమును కారులో నెల్లూరుకు తీసుకొని వచ్చి వెంకటగిరికి తీసికొనిపోయినారని వ్రాశారు. అవును ఇంతేకంటె దగ్గరదారేది!

వీటికి సవరణలన్నా పంపితే పత్రికకు మ్యాటర్ దొరకినట్లు.

* * *

వానలు?

వాన కురిసినంతవరకు మహేంద్రుగా వెందలి రామకృష్ణసిద్ధాంతి వానమగూర్చి చెప్పుతుంటే వారి వాక్పుద్ధో! రైతుల అదృష్టమో అట్లనే జరుగుతున్నది. ఈమధ్య ఒకాయన మూలప్పేట గోశాల్లో పండుకొని చేసిన వరుణజపంవల్ల యీ సకాలవర్షాలు అని చెదమల పోమడులంటారు. కానీ యీగౌరవం శ్రీరామాఫిలిప్సువారిదని నేను ప్రామాణికంతో చెప్పుతాను. ఎట్లానంటారా? సహారా ఎడారిలోనైనా వీరు షూటింగుకు క్యామరా బయటకుతీస్తే మబ్బులు వానలు వుండాలి- సతీతులసి అంతే- చిత్రనిర్మాణంఅంతే! క్లైవుకే వీరికాటిన్యయిటి! కలకత్తాలో వానాకాలమంతావుండి అక్కడ ఎండలువచ్చే సమయానికి- ఇక్కడ వానలుకురిసేవేళకు మదరాసు చేరినారు. కాబట్టి యీవానలు వారిదయవల్లనే వచ్చినవిగాని జ్యోతిషాలు- వరుణ జపాలవల్ల కాదని నామనవి.

కంపెనీవారు వరపులని గోలపెట్టే దత్తమండలాలకుపోతే బాగుంటుందనుకొంటా.

* * *

హిట్లర్ హనుమచ్ఛాస్త్రిగారు:

మూలప్పేట సంస్కృతపాఠశాల ప్రిన్సిపాల్ (యీఇంగ్లీషుమాటమీద చాలామోజు వున్నట్లున్నది వీరి-సంస్కృతః సంవాదంగా నేను మూదలేదు) గాజులపల్లి హనుమచ్ఛాస్త్రిగారు మా గురువులు కంభంపాటి రామమూర్తి శాస్త్రిలవారి సహపాఠి, అని వృత్తరాదిన తెలిసినదిమొదలు వీరిమీద నాకు కొంత గురుత్వం ఏర్పడింది. కాని, అధికారపదవియందుండి హిట్లర్ వలె నిరంకుశులై కొందరికి అపకారంచేస్తూ- పైఅధికారులను చంకబెట్టుకొని స్వైరవిహారధీరులు కావడంచేత 'లోకహితార్థము' వారిని కొంత విమర్శింపవలసివచ్చినది.

మొదట, శాస్త్రిగారి హిట్లరు చండశాసనాలకు- తర్వాతే పాఠశాలపాలనను విమర్శిస్తాం. ఈమధ్య మామిత్రుడు "వలికాహూకేం" లో వ్రాస్తే వీరకోజనాలు ఇంగువ శ్రీకృష్ణయ్యగారి మీద యిచ్చారు. అది శ్రీకృష్ణయ్యగారి ఇంటి మీదున్నంత ఘాటుగాలేదు. ముందు ముందు చూస్తారుగా!

* * *

శాస్త్రిగారిని ఆచార్యులుగా- ప్రిన్సిపాల్ గా పరికిస్తాః:— వీరు అనుకొనేటంత బాగుగా పాఠాలు చెప్పడంలేదని పిల్లలగోల. కాని ప్రిన్సిపాల్ పదవి! గవర్న రే! ఇది ఇతరులను బెదిరించను సాంతపనులు చేసుకొను వుపకరిస్తున్నది.

వీరు బోధించని — అపని చేతగాని పాఠాల సంతామే చెప్పేటట్లు యూనివర్సిటి వారికి లెక్క. 'అబ్బా! శాస్త్రికీ ఎన్నికు? ఎంతపండితుడు? అని వాచాఅబ్బురము గొల్పి, పరీక్షాపత్రముల దెప్పించుకొను ఇది వారికి సహాయ్యపడుచున్నది. ఇతరులకు నష్టాన్ని గూరుస్తున్నది చూడండి :- గోవిందాచార్యులు చెప్పేరసగంగాధరాన్ని, రంగరామానుజాచార్యులవారు చెప్పే మీమాంసను శాస్త్రిగారు సొంతపట్టాలో తగిలించుకొని వున్నారు. అసలు యీపాఠాలను చెప్పను వీరికి శక్తిలేదని వినికిడి. పాపం! యీయిద్దరు ఆచార్యులు- మెతకవారు- మంచివారు- ఇతర అనులేనివారు. అదికాక ప్రిన్సిపాలు కాబట్టి భయంతో వూరుకున్నట్లున్నది.

వీరిసంగతితో విద్యావిధానానికి సంబంధము లేకపోయినా, చదువుకొరకు వచ్చిన వి ... లు మాత్రం కష్టపడవలసి వున్నదిగదా! పూర్వం వీరు గంటి చిన్నోడిలో (ఇపుడు ధర్మశాస్త్రిఅంట) పూపిరి తిరగలేదని పూర్లోపుకారు. ఇపుడు హనుమచ్ఛాస్త్రిగారిచే బోధించే ధ్వన్యాలోకం అరోమాయం అమావాస్య చీకటిగావున్నదట. పిల్లలక్కడ అనుమానమో గురువుకక్కడశో సంతేహామట! అర్థమైనా బోధకశాక్తిలోటు!! కాబట్టి వీరి ధ్వన్యాలోకంలో దబ్బరేపుల ధ్వని తప్ప సాహిత్యధ్వని అవలోకం కాదము లేదని బొంబ్రసేలు గున్నది. చేతగాదంటే ఇంకొకరికి స్తే పిల్లలకు రెండు ముక్కలురావా? ఇక సాహిత్యవిమయంలో - ఒకనాడు భారవిలో ఆడవాళ్ల చేసుకొన్న నిక్కరును వర్ణిస్తూ యుకతంఅనిమూలంలో 'చల్లనం, అని వ్యాఖ్యానంలోవుంటే వీరికి అర్థంకాక తికమకపడి 'చలనం' అనిదిద్దబోయి అభాసంకల్పించినట్లు విద్యార్థుల గుసగుస ఇక శాస్త్రిగారు అపర పాణిని అనిగదా పాలకవర్గంవారిఅంథ విశ్వాసం! అదీ చూడండి, పెద్దపాఠాలు రంగరామానుజాచార్యులవారి దగ్గరకు చింతనకు పోతేనేతప్ప బుర్రకెక్కదట! దీనికిగా ప్రిన్సిపాల్ కాసిరునిచూపుల ప్రసరింపజేసి అక్కడ పోతే మీకు పిండంపేయను- పాఠశాలకు రానీయను అని ఏమేమో బెదరిస్తారట! పిల్లలు చదువనుగదా వచ్చినారు- వారు తెలుసుకోవాలనే అద్దుతగులుట న్యాయమా? ఇదేనా సరస్వతిపూజ? వెంకటరాయశాస్త్రి శిష్యుల నడిగితే వారేమి బయటపెడుతారో!

శూద్రవిద్యార్థి దగ్గరకుపాతేసరే వెనకటిట్టితిరి. ఇప్పుడేమి? దీనిని కడుపుమంట అంటారు తెలుగువారు.

మాటలోమాట:— శూద్రునిదగ్గరకు పోయిన విద్యార్థిని మీరు తిట్టలేదంటారటనే! రుజువు కావాలనా? తిట్లుతినినది నూరంగొలకట తేమయ్య- మీరు అంటుంచేవిన్నది 1. కాళిదాసు రామచంద్రయ్య, 2. వేదం రామచంద్రయ్య, 3. వినుమాల లక్ష్మీనరసయ్య చాలునా? వీరలను హింసించకండి బాధిస్తే: దేవునియాన! ఇంకా గోవిందాచార్యులుగూడ శూద్రవిద్యార్థులను చీపురుకట్టతో పొల్చి, బాగున్నదని చంకనబెట్టుకుంటామా? అని తన 'ఉపమా'పాండిత్యమును (కాఫీహోటలులో వలె) ప్రకటించినారట! ఉపమావాలకువస్తే నల్లగా ఉన్నారని వారిని బ్రాహ్మణులుగారని దూరంగాపెట్టమని ఎవరైనా అనగలరా? ఇంకా చాలావున్నవి. కాలానుగుణ్యంగా వీరుసర్దుకోవాల అనే నామనవి.

* * *

ఇక పాఠశాలావిషయం:— ఈ ప్రకరణానికి అత్యాచారం అని శీర్షికపెట్టాల. అంతా అక్రమగావున్నది. పేరూ అమరభామ సంస్కృతం కావాల అనేవాళ్లకేనా! కానీ, అందరికీ కావాల అనేవాళ్లము. పాఠశాల పాలకవర్గం బ్రాహ్మణులదగ్గరనే ధనంతీసుకొన్నచో బ్రాహ్మణులకే పెట్టవచ్చును. కాని, పాదాలలో పుట్టినవారి దగ్గర తీసుకొని నోటిలో బుట్టినవారికి మాత్రమే యివ్వడం ధర్మంగాదు. మారుగురు బ్రాహ్మణులంటే పదిమందిగూడా శూద్రులుంటారు. అందరు బ్రాహ్మణులకివ్వగా వీరికిమాత్రం ఇవ్వగూడదా అని మాగోల. ఒకరికిచ్చినాముంటే అదీ గవర్నమెంటు స్కాలర్ షిప్!

ఇక బ్రాహ్మణులకుగా దాతలు ప్రత్యేకించినారు అని అంటారా? ఇదికల్ల. నేను క్రిందివారిని విచారించినాను. వారు జనరల్ గా పాఠశాలకన్నారుగాని- బ్రాహ్మణులకే అనిగాని-శూద్రులకు ఇవ్వరాదనిగాని అనలేదు. వివరాలు చూడండి:—

1. అదిశేషునివలె పాఠశాలను మోయుచుండిన స్వర్గీయ శ్రీ రంగారెడ్డిగారి వీలునామాలో 'పాఠశాలకు' అనేవున్నది. దానినకలు కాపీ నా దగ్గరవున్నది.

2. రేబాల పట్టాభిరామరెడ్డిగారు- వారి పెద్దలు బ్రాహ్మణులకు ప్రత్యేకింపలేదనియు- హరిజనులకు డబ్బును యిచ్చేదానికి తన కభ్యంతరములేదనియు- తానూ ఒక కమిటీ మెంబరుగాబట్టి దరఖాస్తులపంపమని సెలవిచ్చినారు. అట్లనే వారికి 2 దరఖాస్తులు ఇచ్చుకొనివున్నారు. మొన్న మీటింగులో ఏమిచేసినారో తెలియదు.

(ఇద్దరు మనుష్యులులేరని అంటికే కార్యదర్శిగారు దీని విషయంలో ఏమిచేసినారు?)

3. కోవూరువారు పాఠశాలకుయిచ్చినది జనరల్ గాగాని బ్రాహ్మణులకని యివ్వలేదనియు- అట్లయిః యిచ్చియుండమనియు అన్నారు. ఇది సన్నపరెడ్డి సుబ్బరామరెడ్డిగారికి తెలుసును.

4. యీనాటి వారుగూడా ఇట్లనే అనిరి. వారూ ప్రత్యేకించలేదు. ఎదురుతిరిగిన శూద్రులకే అనిగూడా అంటారట పోలవర్కగారి సోదరులు.

5. చేనదూరు బలరామరెడ్డిగారు యిప్పించిన దానాలు సంగతి యింతే! అందులో సర్వసమత్వం కోరే కాంగ్రెసువారు- కాంగ్రెసు మంత్రి గోపాలరెడ్డిగారి మామలు కుటుంబానికే కళంకం తెస్తారా?

6. మాపెద్దమ్మ పూడేటి అచ్చమ్మగారిదానం: ఏమివ్రాసినది ఆమెకు తెలియదట! సంగతి తెలిసిన యిట్లు చేయించనీయనని కార్యక్రమం జరిపిన సీతారామరెడ్డిగారు తెలిపి చాలా వగచినారు.

ఇవిచాలవా? ఇంత ఎందుకు? వున్నవాలుగురని- మీవారు 100 గురితో పాటు చూస్తే బాగుండదా?

ఇక కొందరు ప్రత్యేకించినారంటారా? అవును వరేశ్లకత్తెడి అమాయులగు పరిగటూరివారి దగ్గర ఏమిపని చేయరు? కాబట్టి మీరు ప్రత్యేకంగా బలవంతముగాచేస్తే ఇప్పటివారిని కొందరిని కొత్త సంగతి వుందనీయండి, శూద్రులకు ప్రత్యేకించవలసి వుంటుంది. కాబట్టి న్యాయంగా ప్రవర్తించండి. ఇదే మీరు సంస్కృతానికి చేయగలిగిన సేవ.

తరువు—

—హాలికుడు.



ఉజ్వల నవయౌవనము

అమృతజీవనము అది ఒకశోభ, ఒకతృప్తి, ఒక ఆనందము. అదే నవనవోజ్వల యౌవనము. సౌఖ్యము. శరీర సౌష్టవము. ఉష్ణరక్తము. చెక్కిళ్లకు రాగరక్తిమ. నరములకు సత్తువ నిచ్చి జీవనమంతా — అంతరాయములేని - ఒకే ఒక సౌఖ్య సుధాప్రవాహము. అమృతమయ సౌఖ్యజీవనము కావలసినవారికి జీవామృతము ప్రసాదించగలదు. జీవామృత సేవనము ఆరోగ్య బలములను ప్రసాదించును—

అమృతమయ జీవనానికి జీవామృతము

ఆయుర్వేదాశ్రమము, * మద్రాసు.

రైత్వారీ జమీందారి గ్రామోద్యోగీయుల స్థితి.

ప్రభుత్వాధికారము అన్నిటికన్నను ప్రధానమైన దృష్టియందు యొక్క జవాబ్దారియైనట్టియు గ్రామాధికార్లయొక్క గౌరవము కాలక్రమమున అడుగంటి యుండెను తాలూకా జమాబందులయొక్క అవరసేను కూడు లోనగుటయు, ప్రభుత్వము వారొసంగెడు వేతనములో అగ్రవాసిత్తులనుండి గుమాస్తాల యొక్క ఉప్పతికేతను పైఅధికార్లు కోరుచుండెడి సంబాయిత్వి లోసంగుటయు తాలూకా ఆఫీసులయన్న ఠేవికర్య ఇలాస్పెక్టర్లయన్న హేబడు ఆగుటకయ్యెను వార్తిమొదలగు ఖర్చులకోను విలువయుండు మిత్తముచే కుటుంబపోషణ జరుగక యిక్కట్టులు పాలగుచున్నారు. ఉక్కొత్త రాజ్యాంగ విధానమున మనయజమాన్దారి యున వ్రాతిమ్మనుడు ఎక్కువగు కేవలముండు నేమోగాని, మనము ప్రతిష్టించినచో సంఘేతనము హెచ్చుటకుమాత్రము అనతాకముండ వాలదు. ఒకరిద్దరు కిర్దరు తినవులండిరనుకొందము, వారిలో కొందరు తినుండమలు కొనిచెట్టుకలను చెడి యేర్పడు కల్పనివిని వేకొంబిచుక అద్దు పచ్చుచుండెను. రెండవవాడు, స్వగ్రామముగ్రోలు చేకిరించుచున్నను, వాదుకాలక్రీడలయందు మై మరచి, స్వగ్రామునోరక యుండెననుకొందము. యింటిలోనుండి పనిచేసికొనుచుండెడి తల్లిదండ్రి ఏమ్పుచుండెడి బిడ్డకొర్కెకుతీర్చి ఆడుకొను చుండెడి బిడ్డవైపు చూడక వేహాయు పనియందు ప్రవేశించుచుకవాకే అటులే పేర్వతో మనదిద్ది నిర్వహింపుచూ మనా భాగముతో మనకష్టములను ప్రభుత్వమువారికి విన్నవింపకుండితిమేని మనకష్టములు వారికెట్లు తెలియగలవుకే వారికె వారు తెలిసికొనవలయునని ఎంతకాలము కాలము బట్టను మందున్న సంఘములయొక్క అర్దారాకమును విని యిప్పుడిప్పుడు కొందరు గ్రామోద్యోగస్తులు మాత్రమే నిద్రమండిమేల్కొని కండ్లు నలిమికొనుచు బిడ్డలమగు కష్టముల మాతయగు ప్రభుత్వమునకు విన్నవింపుకొను చేశమించుచేనో యని దిగ్గునలేచి కార్యక్రమమున కుపక్రమింపు చున్నారు. కొందరు యింకా నిద్రయందే మన స్తు లీనముచేసి వ్యవధి తెలిసికొనజాలకున్నారు మనగౌరవము మనము దక్కించుకొనినగాని మన మనస్సుపునీతము నొందజాలదు. విశేషిఆఫీసరు అనుకొనబడు, ప్రతిగ్రామోద్యోగియును, తనకట్టి నాకరి వంశపారంపర్యముగ లభించినందులకు గర్వించవచ్చును, గాని జీతవతో అనునప్పుడు కొంచె ముచితిక్కు వచ్చుచుండును. దానిచే మనమిప్పుడు సమర్థింపవలసినదిగా ప్రభుత్వమువారిని ప్రార్థింప వాచుట. ప్రతితాలూకాయందలి, గవర్న మెంటు నాశ గవర్న మెంటు గ్రామోద్యోగియులను విసువుగొనక పాల్గిస్వేవనుకొంచక ఆయాతాలూకాయందు జరుగబోవు సమావేశములకేగి తాలూకాసంఘములద్వారా జిల్లాసంఘములకున్ను, జిల్లా సంఘములద్వారా రాష్ట్రీయ సంఘములకున్ను తద్వారా ఆ ప్రభుత్వమువారికిన్ని విన్నవించు కొనుటకై మీరింకనైనను, సాదరపడిన్తురై శ్రద్ధ వహించి ప్రభుత్వమువారి విధానమునకు అరవు చేయక కార్యక్రమమునకు గడంగుదురని కోరు చున్నను.

గ్రామోద్యోగీయ సంఘములయొక్క శ్రద్ధ మను నిదిగాయు, విననికేవిని, నిద్రించుచుండు పొటలి జరికి, తాలూకాల గ్రామోద్యోగీయులు యిక నయినను, అతాలూకాల సంఘములకు త్వరలో చేర్చవలసి, జిల్లాసంఘములకు బా స ట యై యుండవలెనుగాక

ఆర్. అదినారాయణయ్య,
పనిస్ తాలూకా గ్రామోద్యోగులసంఘ
కార్యదర్శి.

సేలం త్రాగుబోతులు.

బిలుబిడ్డలతో సుఖంగా భుజిస్తున్నాము

కోయంబత్తూరు తాలూకా శేలమంగలం గ్రామోద్యోగీయ సంఘమువారిట్లు వ్రాయుచున్నారు:— ఈ జిల్లాలో మద్యపాన నిర్మూలనచట్టము ప్రారంభమైన మూడువారము లగుచున్నది. సంఘము ప్రెసిడెంటు, కార్యదర్శి గారును గౌరవ గ్రామోద్యోగీయులతో కలసి తాలూకా మంఖ్యగ్రామము లలో మద్యపాననిర్మూలన కమిటీలు స్థాపించు చున్నారము. త్రాగెడి అలవాటుగల వారలకు కలం ఆరంభమున 2-3 రోజులు తత్తరపాటు చెందుచుండిరి. ఇటీవల త్రాగుబోతులు ఈ చట్టము ఆమలునందుండుటచే ఈ దురభ్యాసమును మరచినవారై చాల ఉత్సాహముతో పనిపాటులు చేయుచున్నారు. కేము గ్రామాంతరములలో త్రాగుబోతులను కలసి మద్యపాన నిర్మూలనము గురించి మీయొక్క అభిప్రాయమేమని ప్రశ్నింపగా— "అయ్యలారా! ఇప్పుడు కడుపునిండ అన్నమును ఆలుబిడ్డలతో కలసి ప్రతిరోజు రేయం బవల్లు సుఖసంతోషములతో భుజించుచున్నారము. కల్లుకై వెచ్చించుచుండిన పైకము ను ఇప్పుడు రోజు కనీసము 0-4-0 తక్కువకేక నిలువబెట్టుచున్నారము. ఈ చట్టము నిర్మించినందులకై గౌరవనీయులగు సంఘమి మండలివారికి మా కృతజ్ఞతావందనములు— అని కొనియాడుచున్నారు. ఈ తాలూకా పరివర్దున మైసూరు గవర్నమెంటు వారు కల్లంగళ్లు మూయనందుచే పోనసూరు తాలూకా పరివర్దు గ్రామములలో కొందరు రహస్యముగ త్రాగుచున్నారు. అట్టివారిని పోలీ సోద్యోగీయులు అరెస్టులు గావించుచున్నారు. ఒకటి రెండు నెలలలో యిట్టి దురభ్యాసమును కూడ మాన్పి పరివర్దు గ్రామములలో గ్రామోద్యోగీయుల కమిటీవారు చాల కట్టుదిట్టములతో పనిచేయ మన్నారని తెల్పుటకు సంతసమగుచున్నది.

బాట్లివాలా అరెస్టు.

ప్రధానమంత్రి ఏమంటున్నాడు?

రాజగోపాలాచార్యులుగారు ఢిల్లీచేరకి పోయి నప్పుడు, సోషలిస్టులు కొందరు బాట్లివాలాగారిని విడుదల చేయుడని కేకలువేస్తూ ఎర్రజెండాలు చూపి గల్లాచేసిరి. బహిరంగసభలో సుపన్య సిస్తూ ఆచార్యులు యిట్లనుడివిరి:—

ఈ విషయమునుగూర్చి నా సమాధానమును కోరుట మీకు మంచిదే. కోరుటకు మీకు హక్కు లేకపోలేదు. కాని, ప్రస్తుత మా కేసు కోర్టులో విచారణ దశయం దుండుటవలన, నేను ప్పుడు దానిని గూర్చి మన్నటించుట మర్యాద కాదు. ఏలయన, నేను చెప్పవలసి ప్రభుత్వమైఖరిని నిర్వచించు నదిగను, సమర్థించునదిగను నుండుట సహజము. కాని నేనీవిషయములో బాధ్యతవహించుటలేదని మీరు భావింపకలదు. సంపూర్ణ బాధ్యతతోనే నే నిప్పట్లు వహించుచున్నాను. ఇది దల యొత్తిడి ఇందెంతమాత్రమును లేదు. ఈపని ఒప్పుగా నాకు తోచుటచేతనే ఇట్లొనర్చి యుంటిని. మా కార్యములకు ప్రతిదానికిని నేను బాధ్యత వహించుచుండుటయూ, మీకు మా యందు విశ్వాసము తప్పినచో మీరు మమ్ములను బర్తరఫుచేయుటయు కర్తవ్యమైనపద్ధతి. ప్రజాపాలన గల ప్రతిదేశములోను ఇట్లే జరుగును. వ్యక్తిస్వేచ్ఛములకు సంబంధించిన విషయ మిచ్చట మాత్రమును లేదు. ప్రజలకు మంత్రులయెడ నమ్మకము లున్నచో తప్పినచో అమనదియే ప్రక్కకు విడి యిట్లు సంభవించినను అది చెల్లదేమను వారికే, మనకు పాలకులు చేయుటకే సంభవించు ఆ మాత్రమున జ్ఞప్తియం దుంచుకొనుడు.

ఆంధ్రరాష్ట్రపు పెనుగులాట

ఆచార్యులు:—

రాజగోపాలాచార్యులు ఇట్లన్నారట—

"క్రొత్త గవర్నరులు, హైకోర్టులు, సెక్రటేరియేట్లు, కార్యాలయములు మున్నగునది ఏర్పరచుటకు ఎంతెంత ద్రవ్యము కావలయునో గుర్తింపగలుగు క్రొత్త భాషాప్రయుక్త రాష్ట్రములు కావలెనని విషయ విమర్శకులు కొందరువాదించుచున్నారు బహుశః యీ వ్యాఖ్యాతలు తామే స్వయపాలనాధికారము వహించినయెడల, ప్రజలను ఎక్కువగా మద్యపానమునకు ప్రోత్సహించి కావలసిన ద్రవ్యమునకు రాబట్టింపు యెత్తును రాబట్టెదరు కాబోలు".

పట్టాభిగారు:—

ఇట్లన్నారు—

జరుగవలసినపని జరూరైనప్పుడు కష్టనష్టము లెద్దగా పాటింపరాదు. మద్యపానినిషేధమునే ఒక ఉదాహరణముగా చూడండి. మద్యనిషేధమును అమలుపరచెయెడల 4 కోట్లరూపాయల ఆదాయము తగ్గిపోవును. ఒక్కసేలంజిల్లాలోనే మద్య నిషేధమువల్ల 26 లక్షల రూపాయల ఆదాయ మే తగ్గిపోవును. అట్లయినప్పటికిని, మద్యపాన నిర్మూలనమునే సంపూర్ణముగ అత్యంత శీఘ్రముగా జరుగవలసియుండుటచేత, అపరికి తప్పక ప్రూవుకొంటిమి. భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకూడ అటువంటి ముఖ్యమైన జరూరైన విషయముగా నున్నది.

పరిపాలనావ్యవహారములుగాని, వివిధవిషయబోధనగాని, సభలలోని చర్చలుగాని, రాష్ట్రవాసుల స్వభాషలో జరిగినచేనప్పు, యీ క్రొత్త రాష్ట్రీయ స్వాతంత్ర్య ప్రభుత్వవిధానము ప్రజలకు ప్రయోజనకారి కాజాలదు. రాష్ట్రీయ స్వాతంత్ర్య విధానమే పరీక్షనస్థలో నున్నది గనుక, ఆప్రభుత్వవిధానము ఫలప్రదమగువాకాదాయని నిర్ణయించుటకుపూర్వము ఆప్రభుత్వవిధానము సక్రమముగా పనిచేయుటకు తగిన అనుకూలపరిస్థితులు ఏర్పడవలెను. ఒకరాష్ట్రములో నాలుగు వేర్వేరు భాషలు మాట్లాడు ప్రజలు మండగా చేరియున్నప్పుడున్ను, అట్టి రాష్ట్రీయ శాసనసభలో నాలుగు భాషల మాట్లాడు ప్రజాప్రతినిధులు కలగాపులగముగా చేరియుండి ఒకరు మాట్లాడునది యింకొకరికి బోధపడకుండా, సభ్యులుమాట్లాడునది ప్రెసిడెంటుకు అర్థము కాకుండా యుండినప్పుడు, అట్టిరాష్ట్రీయ స్వాతంత్ర్య ప్రభుత్వ పద్ధతి జయప్రదముగనూ, నిష్పలముగనూ యని చర్చించుట వృధాప్రయత్నము. ఇక ఆంధ్రరాష్ట్ర విషయము ఆలోచించెదమెడల స్వతంత్రరాష్ట్రముగా ఏర్పడి తే తనఖర్చు తానుభరించుకల రాష్ట్రము భారతదేశ మంతటిలోను ఇది ఒక్కటియే. ఈఅంశమును అన్యయములవిషయమై లెక్కలను తేల్చుటకును, నిరరమైన పరిశోధన చేయుటకును మేమిప్పుడు సర్వసన్నద్ధులమై యున్నాము.

క్రొత్తప్రభుత్వములకు కొంతకటి పాలింపబట్టే నుల ప్రమాణము అందునలేనని కోరుటచేయ లేదు. ప్రజల భావములు వేరంగా మారుచున్నవి. మన్నా సమ్మత్రములకు మనము సరిగా అర్థంకేని కొన్ని నిదేశ్య కార్యాచరణల ఇప్రతిపాదనపై ఆధ్యంతరమలు, అటుకొనుము కలుగజాలవు. ఈ కాలములో యిప్పుడు యీభాషాప్రయుక్త రాష్ట్ర విభాగమును వదిమ, కట్ట పాడా వ్యాపారముపకీను మడికట్టి మాట్లాడుడు ఇాజుడిక నాలా క్రొత్తకల్పనము గా కల్పించుటయన్నది.



చీకు లేదు చింత లేదు
ఒకటే ఆనందము
నవయౌవన విలాసము!
మీ కేల యీ కొరత?
ఆ మె క
పూర్ణారోగ్యము!
మీకు అది కొరవడినది.


ఆరోగ్యముండిన స్త్రీకి అంతయు ఆనంద మే!! గృహారాజమాన్యము, సంతానసంపద, పెద్దరికము అన్నియు ఆరోగ్యముండిన అమరగలవు.

ఆరోగ్యము— స్త్రీల ఆరోగ్యము ముఖ్యముగ గర్భకోశముయొక్క స్థితిపై నాధారపడి యున్నది. గర్భమందు యెట్టిదోషములును లేకయుండిన స్త్రీకి ఆ యానందము, ఆ సౌందర్యము; ఆ నవయౌవన విలాసము, సంతానశోభ అన్నియు అమరగలవు.

అనారోగ్య దేహములు మానవి అసలు విడమవా లేదరో. అది అవసరము. మీ ఆనందము మీ అందుబాటులో నున్నది—

"లోధ్ర"
ఆరోగ్యప్రదాయిని
కేసరి కుటీరం — మద్రాస్
ఏజంటు:— శీతారాం జనరల్ స్టోర్స్
— బెజవాడ—

మదన కామేశ్వర లేహ్యం



ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమ మయినది. మేహము, నిస్సారత్తువ, నస్తృత్వ, శుక్లనమము, మొద లగు వాటిని ఖండించి, ధాతు వృద్ధిని గలిగించుటలో పేరుపొందినది. 2 డబ్బీల దాటున. వి పి. 0—7—0 ప్యాక్జులు యుచితం.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, గుంటూరుజిల్లా.

ఈశ్వర్స రత్న పురుష లేహ్యము.

శుక్లనష్టము, వీర్యము పలుచబడుట, నరముల బలహీనత, మలబద్ధము, స్వప్నస్ఖలనము అతిమూత్ర, నిస్సత్తువ, తగ్గించి దేహమునకు బలము, కండపుష్టి, రక్తవృద్ధి, వీర్యవృద్ధి, నరములకు బలము, ఆరోగ్యము వృద్ధిపొందించును. 20 రోజులకు సరిపడు 30 సి. డు. ల డబ్బా రు 1—0—0. ప్యాకింగు తపాలా ఉచితము.

ఈశ్వర ఫార్మసీ, ఫాలకొల్లు.

సోమవరప్పాడు రైతుల ఘోష.

వెంకటగిరి ఎస్టేటులో.

ఈ గ్రామంలోని సెం 12, 13, 14, 154 లోని పట్టాదార్లు కోవూరి నాగయ్య వగైరాలు యిప్పటికి యేబది, ఏబది సంవత్సరముల క్రిందటనే యిచ్చటిభూముల విక్రయించుకొని గుంటూరు తాలూకా మట్లూరులో కాపురముంటూ కూలీచేసుకొని జీవించుచున్నారు. విక్రయముదార్లు వారివారి అనుభవ భూముల శిస్తును ప్రతిసంవత్సరం నగిదికి చెల్లించుచున్నారు. పట్టాలైన ఎప్పటివో పాతడిక్రీలున్నవని ఎక్కడనో గరర్ను మెంటూ గ్రామాదులలో బ్రతుకుచున్నవారిపై వరలక్ష్మీలున్నా, ప్రతిసంవత్సరం శిస్తు చెల్లించుచున్న అనుభవదార్ల భూములకు స్థిర జప్తీలుపెట్టి అల్లాడించుచున్నారు. దివాన్ శ్రీ యుత సుబ్బరావు నాయుడుగారు యిచ్చటికి వచ్చి మాగోడువిని అప్పటికి పదకు పట్టాలపైన వుండబడిన డిక్రీలు మొత్తముచేసి కొంత త్రోసివేసి కొంత నిలువచేసి ఆ మొత్తమును చెల్లించుకొని అనుభవప్రకారం ప్రత్యేకపట్టాలు ఇవ్వవలసినదిగా వుత్తర్వులిచ్చియున్నారుగాని- ఆ వుత్తరువుల కమలులేదు. పట్టా ట్రాన్సుఫర్లు కానూలేదు- పైబాధలు ప్రతి సంవత్సరం మాకు తప్పనూలేదు.

ఈ గ్రామంలో పూర్వ మెరకి దో, సర్వేనెం 108/3 బరు దిరిశవపుతోట యం 8-44 సెంట్ల ప్రదేశము రివిన్యూవేలం జరుగబడి సర్కారువారు కొనియున్నదానికి, యీ గ్రామ కాపురస్తులు మోటు మట్టి నాగయ్య కూరిసేని పొదిలి కొండయ్య వగయిరాలు దరఖాస్తు చేయగా ఆ భూమిమీద వుండు బకాయివున్న డిక్రీలవగయిరాలకు తాశీలు దార్లవగయిరాల ఖర్చులకు సంజాయిషీ చేయబడిరు 500 లకు తీర్మానించి చెల్లించుకోబడినది, గాని ఈ మొత్తము యెందు క్రిందపోయినదోగాని తిరిగి డిక్రీల అమలు జరుపుచున్నారు. పట్టాలు యిచ్చియుండలేదు.

ఇలాంటి యిబ్బందులు యింకెన్నియోకలవు. ఈ యవస్థలుపడలేక రైతులరక్షకుల ప్రాణము లుంచుక జీవిస్తుంటే, శ్రీశ్రీ కుమారరాజాసాహేబులవారి పట్టాభిషేకమని పైకం వసూలు సాగించారు. లేట్ మహారాజాగారి శిలావిగ్రహ నిర్మాణమునకు చందావసూలు ప్రారంభించారు. ప్రభువు పట్టాభిషేకమప్పటికి ప్రజల కష్టముల తొలగించి సంతోష చిత్తులచేయుటవిధి. ఈపద్ధతి ప్రభుత్వమునందిప్పటికిని వర్తించుచున్నది. కనుక సంస్థానమువారు ప్రస్తుతపయికం వసూలు- బకాయి డిక్రీలువున్నలు- వసూలు నాపి న్యాయశీలుడగు నొక స్పెషలు ఆఫీసరును మా గ్రామమునకుపంపి విచారించుట కర్తవ్యము. కాని యిప్పుడు చేయబూనుచున్న పంద్రెండు సంవత్సరాల లిమిటేషను జమాబంది లెక్కలవలన లేదని ఘోషించుచున్నాము. ఏలననగా ఇరసాలు నామాతోగూడ రశీదు లిచ్చిన చిట్టాలిచ్చిన ఎస్టేటు కరణములు పంపుటకద్దా. "కరణము చెప్పిందే లెక్క, కాకులు ముట్టిందే పిండం" అనునట్లు, రైతు జీవిత మంతయు, ఎస్టేటు కరణములచేతిలోనిదే. ప్రస్తుతం ఎస్టేటు రైతుకష్టము విచారించుటకొరకు కమిటీని రివిన్యూ శాఖామంత్రిగారు నిర్ణయించినట్లు ప్రచురణమైనది. కమిటీవారు పోలీసు విలేజీలకు విజయంచేసి ఆయా ప్రాంతాల్లోని లోపాలను ఆయా గ్రామాదులలో దండోరా మూలకముగా ప్రచురపరుపవలసినట్లు గ్రామము పట్ల వుత్తరువులు కరుణించినయెడల

జమీందారీ విచారణసంఘం.

నాయకుల పర్యటన.

శాసనసభవారిచే నియమింపబడిన జమీందారీ విచారణసంఘంవారు ఒక ప్రశ్నావళిని ప్రచురించియున్నారు.

ఆ ప్రశ్నావళిని భర్తీచేసి డిసంబరు తే 1 ది లోపల మద్రాసు రివిన్యూశాఖ కార్యదర్శి టి. విశ్వనాథంగారికి పంపవలసియున్నది.

ఈ ప్రశ్నావళిని భర్తీచేసిపంపుటలో వ్యక్తుల ద్వారాపంపిన చాలా అనర్థములుగలవు. కావున జిల్లా రైతుసంఘాలుగాని, జిల్లా జ॥ రై॥ సంఘాలుగాని, తాలూకా సంఘాలుగాని, తయారు చేయించి తమద్వారా పైకిపంపవలెను. సంఘాలు లేనిచోట్ల వెంటనే స్థాపించి సదరు సంఘాల ద్వారానే పంపవలెను.

ఈ ప్రశ్నావళిని భర్తీచేసిపంపుటకు అవసరమగు సహాయసంపత్తి నొసగుటలో

రంగాగారును
మంజేశ్వరశర్మగారు
రామానాయుడును
మరికొందరును

ఈ క్రింది ప్రోగ్రాము ప్రకారం అన్నిజిల్లాలలో సంచారము చేయుదురు. కావున ఆయాజిల్లా రైతు ప్రముఖులును, రైతునాయకులును, రైతు సేవకులు మొదలగువారు ఫోరట్టాలతోగూడా ఆయా సెంటరులలో వచ్చి కలుసుకొనవలెను. మరియు వీలున్న ఆ కేంద్రములలో జమీన్ రైతులసభలే ఏర్పాటుచేసిన బాగుండును.

ఈ క్రింది ప్రోగ్రాములో నిర్ణయించిన తేదుల ప్రకారం ప్రదేశాలు మార్చవలసియున్న యెడల ఆయాజిల్లాసంఘములవారు యీ క్రిందిఅడ్రసుకు తెలుపవలెను. ఇందునుగూర్చిన అన్ని వివరములకు ఈ క్రిందివారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలెను.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
జమీన్ రైతు పత్రిక, నెల్లూరు.

సంచార కార్యక్రమం.

18-11-37	కాళహస్తిలో రెడ్డిసత్రమున
19-11-37	వెంకటగిరిలో కళ్యాణరావుగారి గృహమున
20-11-37	వంగోలులో పొత్తూరుఅయ్యన్న శెట్టిగారిసత్రమున
22-11-37	బెజవాడగవర్నరుపేట ఆ॥ రా॥ రైతుసంఘఆఫీసున
23-11-37	కొవ్వూరు రెబ్బాప్రగడ మంజేశ్వరశర్మగారి గృహమున
24-11-37	కాకినాడలో కాంగ్రేసుఆఫీసున
26-11-37	చికాకోలు ప్రజావాణి పత్రికాఆఫీసున
27-11-37	నాపడలో ట్రావలర్సు బంగళాలోన

చెంగల్పట్టువారు 17-11-37 తేదీన మద్రాసు వాహిని ఆఫీసులో కలుసుకొనవలెను.

రైతులు తమతమ కష్టములను నక్కగా చెప్పుకొనుట కవకాశము గల్గునని విన్నవించుకొనుచున్నాము.

—ఒక రైతు.

సుంకొల్లు గ్రామరైతుల దురవస్థ.

సుంకొల్లు గ్రామము నాజవీడు తాలూకాలోనిది. ఎలమర్రు జమీందారుకు చెందియున్నది.

కేడీకాలములో ఒకప్రక్క ఋణవిమోచనమును గురించియు, ఒకప్రక్క రయితుల కష్టములను గురించియు, ఆందోళనచేయుచుండగా నాజవీడు తాలూకాలో ముఖ్యంగా సుంకొల్లు గ్రామములో రయితుస్థితి చెప్పలేనంత ఘోరంగా వున్నదనిన ఆశ్చర్యమే. 1925 లో వుప్పెన వచ్చినప్పుడు తెగిపోయి సిధిలమయిన చెరువులోపల పందుల పెంచుటకు చేరుసెనగ పైరు వేసి నేటివరకు ఆచెరువుక్రింద వున్నభూమికే యం 1-కి రు 6-0-0 లు నీటితీరువ వసూలు చేయుచున్నాడంటే యెంత ఘోరమో రైతు క్షేమాభిలాషులు గమనించెదరుగాక. ఆపేదరైతులు సిస్తుభాగముతో క్రుంగిపోవుచు వేసిన చేరుసెనగ మొదలలైన మెట్టపైరులువేస్తే పందులు మొదలైన అడవిజంతువులు పాడుచేయుచుండగా, వాటిని బెదరగొట్టినను రయితుయొక్క స్థితి చెప్పనంత ఘోరమే. ఎస్టేటు వుద్యోగుల దౌర్జన్యము వర్ణనాతీతము. యీమధ్య ఒకరయితు తాలూకాకు చేరుసెనగ చేనిలోకి ఎలుగుబంట్లు వచ్చి త్రవ్వుచుండగా ఆరైతు బెదరకొయబోగా వానిమీద మూడు ఎలుగుబంట్లుపడి వానిని తీవ్రముగా గాయపరచినవి. అతడు 2 నెలలు ఆసుపత్రిలో వుండి తరువాత చనిపోయినాడు యీ విషయములన్ని జిల్లాకాంగ్రెసువారికిన్ని, ఆంధ్ర రైతురక్షణయాత్రవారికిన్ని నిశ్చయించుకొన్నారట కాని, యేమిమేలు గలుగలేదని యీమధ్య సేవ ప్రచారమునకు వెళ్లిగా చెప్పినారు. రయితు ఏసోలకుగింజలో పక్కపూట జావత్రాగడానికి అడవినుండి ఎండుకట్టెలు ఏరితెచ్చుకొనేనా వాని పాపముపండినట్టే. అడవికి పశువులు వెళ్లుటకు దారిలేకుండా ఇళ్లచుట్టు పందులను పెంచుటకు వూరిచుట్టూ బీళ్లను ఆపుచేయించినారు. అందులబీళ్లకు కంపవేయుట రయితులందరు వుచితముగా పనిచేయవలసినదే. (తన వుర్రి తాదుతాను తగిలించుకొన్నట్లు)

తమప్రియమయిన అడవిజంతువులకంటె రైతులను తక్కువగా జూచుచున్న జమీందారునికి హృదయమున్నదా?

వీరమాచనేని సాంబమూర్తి,
నూజివీడుతాలూకా రైతుసంఘ
సహాయ కార్యదర్శి.

జమీందార్లకు హెచ్చరిక

సంయుక్తరాష్ట్ర ప్రధానమంత్రి గోవిందవల్లభ పంతుగారు పాట్నాలో 20 తేది ఇట్లుఉపన్యసించిరి:—

"జమీన్ రైతుల ఎడ జమీందారులు సామభూతిచూపవలెను, రైతులకష్టములను జమీన్దారులు తొలగింపవలెను. రైతులస్థితిని బాగుచేయు కాంగ్రెసు కార్యక్రమాన్ని జమీందారులు ప్రతిఘటిస్తే వారెన్నటికి విజయం పొందరు"—

ప్రకాశంపంతులవారాయా? తమ రింతమాత్రం జమీందార్ల హెచ్చరిస్తే జమీందార్ల ప్రతిరోజు రైతులనుపెట్టేబాధలు కొంత ఉపశమిస్తవిగదా?



జీరక్ భ్రాగ్

అజీర్ణం, అరుచి, వాంతులు, శూల, జ్వరం, తలతిరుగుట, నోట నీరూరుట, పైత్యవికారముల తక్షణం నిలుపును, వైద్యులచే పొగడ్తగాంచినది, రుచిగానుండును. వెల రు 0-4-0.

జీరక్ భ్రాగ్ ఆఫీసు, తిరుపతి.

అన్ని మందులషాపులలో దొరకును.

"తెలుగులా" బుక్కులు.

ఎస్టేటులాండు ఆక్టు (యినాములఆక్టు) దావాలు, పిటిషనులు, కాలము, తెలుగు పెద్యూల్సు చేర్చి-	1-4-0
ఋణపరిష్కార చట్టము కొత్తఆక్టు	0-5-0
మోటారుబండ్ల చట్టము	0-6-0
గ్రామకోర్టుల చట్టము 1937 వరకు సవరణలు సివిల్ క్రిమినల్ చేర్చి-	0-8-0
రిజిస్ట్రేషన్ ఆక్టు-	0-12-0
హిందూలా సారాంశము-	0-8-0
ఆస్తిట్రాన్సుఫర్ చట్టము-	0-8-0
ఫ్యాక్టరీ ఆక్టు	1-0-0
సివిల్ ప్రొసీజరుకోడు (1937 సం॥ సవరణ కేసులతో 600 లు-	8-8-0

తెలుగులా రిపోర్టులు ప్రతినెల 1, 15, తేదులయందు బుక్కులుగా వెలువడును. అన్ని హైకోర్టులు ప్రివికౌన్సిలు తీర్పులు, కొత్తఆక్టులు జి. ఓ. లు ప్రకటించబడుచుండును.

సంవత్సరచందా 8-0-0

మేనేజరు,
తెలుగు లాజర్నలు ఆఫీసు, నెల్లూరు.

గ్యారంటీ గ్యారంటీ

సంగీత పాఠకులు డ్రామా యాక్టర్లు సేవింపదగిన

గంధర్వ కిన్నర స్వరామృతం.

గానకళ వభివృద్ధికి దెచ్చుటయందీ మందు అమృతతుల్యం, ఆశ్రిత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని బొంగురుగొంతుక కలవారి పాలిటి కల్పవృక్షమై అత్యాశ్చర్యమగు కోకిలస్వరమును కూర్చుటయందు దీనికిదియేసాటి. వేయేల ఇదివాడిచూచి ధన్యులుగండు. గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజి ప్రత్యేకం)

శ్రీవాణి అండ్ కో, అల్లీపురం
వాల్తేరు ఆర్. యస్.

ఉచితం! నవా సంజీవి. ఉచితం!!

ఇది కొరుకు చురుకు బట్టంటు కుష్ఠుసంకటపు వ్యాధులను వారించుటయేగాక మహాకష్టపాపులను వారించుటలో రామబాణం వంటిది. పోష్టు ఖర్చు 0—2—0 అణా బిళ్లలు పంపవలెను.

యస్. వి. శాస్త్రి అండు కో.
ముప్పవరం, పెంకెపేపోష్టు.
నెల్లూరు జిల్లా.

జమీన్ పద్ధతే పోవలెను.

అంతవరకు

ప్రభుత్వమే పాలించవలెను.

—(o)—

దర్శిడివిజన్ జమీన్ రైతుల మహాసభ తీర్మానములు.

నెల్లూరుజిల్లా దర్శిడివిజన్ జమీన్ రైతుల మహాసభ తాళ్లూరు గ్రామములో తే 20-10-37 దిని మ.రా.రా. శ్రీ కోటు జయరామరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై సభకు హాజరైన సుమారు 5000 (అయిదువేలమంది) రైతులచే యీక్రింది తీర్మానములు ఏకగ్రీవముగా తీర్మానింపబడినవి.

తీ ర్మా న ము లు.

1. జమీన్ రైతుల ఆర్థిక, రాజకీయ, విజ్ఞానములను నిరోధించుచు, దేశాభివృద్ధికి ప్రబల ఆటంకమును గల్పించు జమీందారీపద్ధతి, పూర్తిగా తొలగిపోవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు.

2. జమీందారీపద్ధతి పూర్తిగా తొలగిపోవులోపల, జమీన్ రైతుల ఆర్థిక రాజకీయ, స్వేచ్ఛా స్వాతంత్ర్యముల పెంపొందించుటకై జమీందారీల నన్నిటిని డైరక్టుగా ప్రభుత్వ పరిపాలనక్రిందికి తీసుకొని పరిపాలించి, పరిపాలనావసరములకు ఖర్చుల యీకట్టుపోను, మిగిలియున్న ధనమును జమీందార్లకిచ్చు పద్ధతిని, అమలులో పెట్టవలయునని, ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

3. వెంకటగిరి యెస్టేటుపాలన చాల దుస్థితిలో నున్నది. జలాశయములు పూర్తిగా చెడిపోయినవి. తకరర్లు హెచ్చినవి. డిక్రీలబాధ పెరిగినది. పట్టాట్రాన్సుఫర్లు, యిస్తిఫాలు, అములు జరుగ దంతేదు. జమాబందులులేవు. లంచాలబాధ హెచ్చినవి. కంచలపుల్లరులు హెచ్చినవి. కంచాలు సరాసరి గ్రామాదులకివ్వకుండా, కొందరు యిజారాదార్లకిచ్చి, గ్రామాల కపకారంచేస్తూ యున్నారు. రైతులుచెప్పుకుంటే వినేదిక్కు లేదు. అధికారాలుండిన సమర్థుడైన దివాన్ గూడా లేడు. ఎన్నికల్లో తమకు ఓట్లివ్వనివారిమీద సివిల్ క్రిమినల్ కేసులు చేస్తూయున్నారు గాన, యీ వెంకటగిరి ఎస్టేటును, వెంటనే కోర్టు ఆఫ్ వార్డ్సు పెత్తనంక్రిందకు తీసుకోవలయునని యీసభవారు శ్రీ మద్రాసు గవర్నమెంటువారిని కోరుచున్నారు.

4. ప్రభుత్వరుసుమానం హెచ్చించే నిమిత్తం, జమీందార్లమీద ఆదాయపుపన్ను వేయవలసినదని యీ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

5. జమీన్ రైతు విచారణ కమిటీవారు ప్రకటించిన ప్రశ్నావళికి జవాబులు తయారుచేయించి పంపుటకును పైకమిటీయెదుట సాక్ష్యము యిప్పించుటకును తగుయేర్పాట్లు చేయుటకు యీ సభవారు యీ క్రిందివారిని ఎన్నుకోవడమైనది.

1. వాగిచెర్ల రామిశెట్టి
2. రావిపాటి మహానందిచౌదరి
3. నీలంరాజు పట్టాభిరామయ్య
4. ఇడమకంటి గుర్వారెడ్డి
5. భోగిరెడ్డి యల్లమందారెడ్డి
6. రాచకొండ కోటయ్య
7. పోగుల యల్లమందయ్య
8. మారెళ్ల శీతారామయ్య
9. పరుచూరు బాలవర్సయ్య

ఎస్టేటులాండు అక్టుసవరణ

6. (1) గవర్నమెంటు గ్రామాదులమాదిరి మెట్టమాగాణి అను రెండువిధములేగాని మురం ఆశ్లేషాముగారి వుండకూడదనియు, అధమము చుట్టుప్రక్కల గవర్నమెంటు గ్రామాదుల శిస్తు లెక్కకంటె మించియుండకూడదు.

(2) పంటలు నష్టపడినపుడున్నూ, సాగుబడి కానపుడున్నూ గవర్నమెంటు గ్రామాదులమాదిరి శిస్తురెమిషన్ యుండవలయును.

(3) సర్వేలో విస్తీర్ణము హెచ్చిన అంతకు ముందు శిస్తులకంటె యేవిధముగా మించరాదు.

(4) పైర్లవారి శిస్తు పూర్తిగా రద్దుచేయవలయును.

(5) వెంకటగిరి యెస్టేటు ఉత్తరఖండం తాలూకాలలోయుండే వరవడి శిస్తు పూర్తిగా తొలగవలయును.

(6) తోటలలో దిగుడుబావుల దిన్నెలు, హెచ్చువిస్తీర్ణమును ఆక్రమించుకొని యున్నది. ప్రస్తుతము వాటికిగూడ శిస్తు కట్టుచున్నారు. సదరు బావికి, దిబ్బకు, నీలితొట్లకు శిస్తుకట్టకుండా మినహాయించవలసినది.

7. ఎ. చెర్వులు, కాలువలు, వగయిరా నీటివసతులు, పూర్తిగా చెడిపోయి దుస్థితిలోనున్నవి గావున రైతుల అప్లికేషన్లలో, అవసరమునే కుంటానే, గవర్నమెంటువారు ఒక యింజనీయరును నియమించి, ఒకమాటు చెర్వులు వగయిరా అన్ని జలాధారములను, ప్రభుత్వమువారి డబ్బుతో బాగుచేయించి, సదరు ఖర్చు మొత్తమును జమీందారుదగ్గర రాబట్టుకోనవలయును.

(బి) చెర్వుల ఆయకట్టు ప్రభుత్వమువారే నిర్ణయించవలయును.

8. ఎస్టేటు ల్యాండు అక్టు కేసులు రెవిన్యూ కోర్టు అధికారంక్రింద యుండక శివిల్ కోర్టుగాని లాండుకోర్టుగాని అధికారము గలిగియుండవలయును.

(9) జమీందారి భూముల శిస్తు బాకీలకు యేభూమి బాకీకి ఆభూమి జవాబుదారేగాని రైతుయొక్క యే చరాస్తిని జప్తుచేయరాదు. అరెస్టువారంట్లు వుండరాదు.

(10) రైతాదీన పట్టాభూములలోయుండు చెట్లయందు రైతుకే సంపూర్ణ హక్కు గలిగియుండవలయును.

(11) యేగ్రామ కంచెలు, అడవులు, పశువులమేతకు ఆగ్రామపశువులను ఉచితముగా మేపుకొనుటకు సంపూర్ణహక్కు గలిగి యుండవలయును.

(12) అడవులలో రైతుకు అవసరమైన కట్టె, కంప, కలప, ఆకు, గృహనిర్మాణసామానులు, ఉచితముగా తెచ్చుకొనుటకు రైతుకు అధికారముపుండవలయును.

(13) శిస్తువసూలు ప్రక్క గవర్నమెంటుగ్రామాదుల మాదిరిగానే వాయిదాలు పెట్టి వసూలు చేయవలయును.

(14) రైతాధీన భూములు అనుభవము ప్రకారమువారి వారి పేరట పట్టా యుండవలయును. అట్లా చీలుపట్టాలు యివ్వేవరకు శిస్తువసూళ్లు చేయరాదు.

(15) పట్టాట్రాన్సుఫర్లు ఇపుడు రిజిస్ట్రేషన్ ఆఫీసులలో జరుగుచున్నవి గాని పట్టాట్రాన్సుఫర్లు గావడంలేదు. కావున విక్రయమైన 3 మాసములలోపల పట్టాట్రాన్సుఫర్లు గావలయును. అట్లా గాని చో శిస్తువసూలుకు జమీందారుకు అధికారము యుండరాదు. పట్టాట్రాన్సుఫర్లు యేవిధమైన రుసుము వసూలు చేయకూడదు.

(16) దశబంధం చెర్వులకుగూడ యితరచెర్వులమాదిరి, దశబంధం యీనాందారుకు రిపేరుచేయించు బాధ్యతలేకుండా రిపేరుబాధ్యతయంతయు జమీందారుకే యుండవలయును.

(17) 20 సంవత్సరముల కొకపర్యాయము రు 1-0-0 కి 0-2-0 శిస్తు హెచ్చించు అధికారము వుండరాదు.

పై సవరణలను తక్షణమే లాండుఆక్టులో సవరించవలయునని శ్రీ ప్రభుత్వమువారిని, మంత్రులను, యీసభవారు ప్రార్థించుచున్నారు.

7. జమీందారీ గ్రామాదులలో గ్రామోద్యోగులు, యిటు జమీందారీకి అటు ప్రభుత్వమునకు, జవాబుదారులై గవర్నమెంటు గ్రామాదులకంటె, బాధ్యత యెక్కువగాయుండి, జీతములు తక్కువగాయుండి లంచగొండితనము యెక్కువగాయుండి, రైతులు యిబ్బందిపడుచున్నారుగాన, జమీందారీలలోని గ్రామోద్యోగులకు, గవర్నమెంటు గ్రామాదులలోమాదిరి, జీతములు నిర్ణయించమని, యీనాంగ్రామాదులలోగూడా, కలవాశం పద్ధతి పూర్తిగా తొలగించి రొఖజీతములె, పైవారివలె నిర్ణయించమని, కరణాలకు జమీందారీ లెఖలతో సంబంధం యున్నందువల్ల, రైతులపట్ల కేవలం జమీందారీ అభిమానంతోనే పనిచేస్తూయుండడమువల్ల, రైతులకు అన్నివిధాల చిక్కులుగల్గుచు, రైతులు మహాబాధలు అనుభవించుచున్నారు గాన, గ్రామోద్యోగులు యెవరుగూడా డైరక్టుగా గవర్నమెంటుకేగాని, జమీందారులకు ఏలాటి సంబంధమున్నూండి వారి పనులు చేయకుండా యుండులాగున కట్టుదిట్టము చేయవలయునని ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు.

8. దర్శికి తూర్పువైపు సుమారు 79,80 గ్రామాదులు గలిగియుండి రోడ్డు ఒకటైనను లేక, ప్రయాణ సౌకర్యములకు వ్యాపారసౌకర్యములకు ప్రజలు యిబ్బందిపడుచున్నారు గాన-

(1) దర్శినుంచి పొదిలమూరు, గంగవరంమీదుగా, ఒంగోలు చీమకుర్తి వచ్చురోడ్డులో చీమలమ్రిదగ్గ కలుపునటుల ఒకరోడ్డున్నూ-

(2) ఒంగోలు అద్దంకి వెళ్లురోడ్డు ప్రక్కనవుండు వెలంపల్లిదగ్గనుండి, తాళ్లూరు లక్కవరం బొద్దికూరపాడు మీదుగా ఒకరోడ్డున్నూ-

పైవి వేయించవలసినదిగా ప్రభుత్వమువారిని గుంటూరు, నెల్లూరు జిల్లాబోర్డులవారిని యీసభవారు ప్రార్థించుచున్నారు.

9. ప్రతిగ్రామానికి గ్రామ పంచాయితీలు యేర్పాటుచేయవలసినదనియు, రివిన్యూలో 1/4 వంతు పంచాయితీలకు యివ్వవలసినదనియు హెచ్చు అధికారములు ఇవ్వవలసినదనియు, గ్రామముల లోని గ్రామకంఠములు కొండలు, తోపులు, చెర్వుకట్టలు, తోట్లు పశువులనీర్లు త్రాగు గుంటలు, శ్మశానములు మొదలగు పాముదాయక భూములు యావత్తు పంచాయితీల స్వాధీనములోనే యుండవలెననియు, వాటిపై పూర్తిఅధికారము గలిగియుండవలెనననియు, నీటిపారుదల అధికారము పంచాయితీకే యుండవలయును గాని, జమీందారుకు వుండకూడదనియు, శిస్తువసూలు అధికారము గ్రామాధికార్లకుగాని, ఎస్టేటు యేజంట్లకు వుండకుండా పంచాయితీకే వుండవలసినట్లు చేయమని ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

10. రెండువేల జనసంఖ్యగల ప్రతిగ్రామములో ఆయుర్వేద ఆసుపత్రి పెట్టవలసిన దనియు, ముఖ్యముగా 8 వేల జనసంఖ్యయున్న చందలూరు గ్రామములో త్వరలో ఒక ఆయుర్వేదఆసుపత్రి పెట్టవలసిందిగా నెల్లూరు ఉత్తర జిల్లాబోర్డువారిని యీసభవారు కోరుచున్నారు.

11. ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘము వారును, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము వారును జమీన్ రైతుల కనీసపు కోర్కెలనుగూర్చి, ఆమోదించిన ప్రణాళికను, ఈసభవారు బలపరుచుచున్నారు.

12. ఆంధ్రుల ఆర్థిక రాజకీయ, విజ్ఞానౌన్నత్యానికి ప్రత్యేకఅవసరమని ఆంధ్రరాష్ట్రం నిర్మించమని, మద్రాసుప్రభుత్వము వారిని యీసభవారు కోరుచున్నారు.

13. కొటికలపూడి వగయిరా గ్రామముల నివేశస్థలములను వెంటనే గ్రామకంఠములుగా, పరిగణించి వాటిపై భూమిశిస్తును, రద్దుచేయవలసినది.

14 1. వెంగిలిగుండం, 2. పవుమటి పీరాయపాలెం, 3. ఉప్పలపాడు, 4. పొదిలమూరు 5. బొట్లపాలెం, 6. సామంతపూడి, 7. వరటపాలెం, 8. తుమ్మెడలపాడు, 9. బొద్దికూరపాడు, 10 తాళ్లూరు, 11. శివరాంపురం, 12. ల్నవరం 13 తురకపాలెం, 14. నూరెళ్ల, 15. పులిపాడు గ్రామాదులచెర్వులు రిపేరుచేయక, రైతులు నష్టపడుచున్నాడుగాన, వెంటనే రిపేరు చేయించమని యెస్టేటును ప్రభుత్వమును యీసభవారు కోరుచున్నారు.

15. మద్రాసు ప్రభుత్వమువారు ప్రవేశపెట్టనున్న మారటోరియం బిల్లును, వెంటనే ప్రవేశపెట్టవలసినది అనియు దానిని గత తే 15-7-37 నుండి అమలులోనికి వచ్చునట్లు అన్వయింపచేయబడవలెననియు, రు 400-0-0 లు శిస్తుకట్టు రైతులకేగాక చిన్న పెద్ద భేదములులేక రైతులందరికి మారటోరియం అన్వయింపచేయవలయుననియు వ్యవసాయ కూలీలకు, ముఠాదార్లకు గూడా యీబిల్లు అన్వయింప చేయవలయుననియు క్షీణించు వ్యవసాయ వరుమానము క్రింది వచ్చేవారేగాక, పల్లెటూళ్లలో యుండు చాకలి, మంగలి, కమ్మరి, కుమ్మరి, నేత మొదలగు వృత్తుల వారికిగూడా అన్వయించునట్లు చేయవలయుననియు, యేవృత్తిలేకపోయిన వారిజనులందరికి యిది అన్వయించునట్లు చేయవలయుననియు, జమీందారీ రైతులు జమీందారీలకు ఇవ్వవలసిన శిస్తు బకాయిలు 1937 జూన్ ఆఖరువరకు బాకీకిద్దెల మొత్తాలకుగూడా బిల్లు అనువర్తింపచేయవలయుననియు, 15-7-37 కి దరిమిలా శిస్తు బాకీలకు, యేలంబడ్డ భూములు, యీలం రద్దుగావలయుననియు, మారటోరియం కాలంలో వడ్డీ వారకూడదనియు, ఋణపరిష్కార చట్టమును, వెంటనే ప్రవేశపెట్టవలయుననియు, దానిలో

(మిగిలినది 8 పేజి 2-వ కాలంచూడుడు.)

Wanted Agents.

Salary 100/- Allowance, 50/- Cash bonus Rs. 50/-

Nationals (Wollen & Silk Mills) Ltd.,

Ludhiana.

జమీ౯రైతు

28—10—37.

ఆంధ్రసభలు.

అసహాయోద్యమ దినాలనుండి పలచబారిన ఆంధ్రమహాయోద్యమ ప్రాధాన్యత గత 25 తేది బెజవాడలో జరిగిన ఆంధ్రమహాసభలతో తిరుగా పునరుజ్జీవింపబడిందని ఊహించవచ్చు యున్నది. కాకతాళీయంగా సాంబమూర్తి గారి మేల్కొల్పు పునరాందోళనకు కారణమైనా లోపల అంతకుముందే ఆంధ్రుల హృదయాల్లోకలిబెడుతున్న విషయమే. అయితే 1921 నుండి భారతజాతీయోద్యమం మహోన్నతపథంలోనడుస్తున్నందున యీ ఉపఉద్యమాలు స్తంభించబడ్డవి. నేడుతిరుగా దేశం శాంతివాతావరణం ఏర్పడ్డతర్వాత పునరపి ఆకార్యక్రమం బహిర్గతం గాకతప్పదు. కావున యీ ఆందోళనకు ప్రత్యేకకారణాలు నామమాత్రమే.

అదిగాక కాంగ్రేసువారు అధికార స్వీకారంచేసినతర్వాత వెనుక ఏవాంచితాలనై వెలుపల ఆందోళనచేస్తున్నామో నేడు అంతర్ముఖంగా తల్లడిల్లి తీవ్రకృషిచేయడం విధ్యుక్తం. అందువల్ల గూడ యీమహోద్యమాన్ని లేపడం చాలా అవసరం-

కాని రాయలసీమవారికి ఔత్తరేయులయడ ప్రత్యేక అపోహలు కొన్ని ఏర్పడ్డవి. ఆంధ్రవిశ్వవిద్యాలయ కేంద్రస్థానం విశాఖలో నెలకొల్పడంతో ఇవి మరింత బలపడ్డవి. విశాలదృష్టిగలవారికి యివి భయకారణాలు గాకపోయినా నిజంగా యిది చేయరానంత పొరపాటని ఒప్పుకోకతప్పదు. అందువల్లనే రజితోత్సవాధ్వర్యసోమయాజి రామకృష్ణారెడ్డిగారు కొన్నిసేఫ్‌గార్డుల సూచింపనుత్సహించెను. అవి కేవలం జిన్నాకోర్కెల్లాగ సంకుచితంగా కనుపడ్డా రాయలసీమవారి భయాందోళనలో ఎట్టినింద మోపలేలుకున్నది.

కాని ప్రత్యేకాంధ్ర రాష్ట్రసమస్య మహోన్నతజాతీయవికాస సౌధరాజం. దాన్ని ప్రశ్నార్థకమ్ముల చేయరానిది. మనలో మనకు స్వల్పభేదభావాలను రాష్ట్రసమస్యకు అడ్డుపెట్టజూచుట దీర్ఘదర్శకత్వంకాదు. అట్లయ్యేయడలజిన్నాకోర్కెలపట్లగూడా అట్లేపించవీలుండదు.

రాష్ట్రాన్నిప్రత్యేకంగా చేల్చుకున్న తర్వాత రాయలసీమవారి భయకారణాన్ని తొలగించే కార్యక్రమానికి పూనుకోవడం తక్కిన ఆంధ్రులందరికి కర్తవ్యం.

ఈచిన్నస్వల్పభేదాలను మనం పాటిస్తున్నందువల్లనే విశాలదృష్టిగల డాక్టరు రాజన్ అంతటినాడునూడ యీస్వల్ప కారణాన్ని ముడిపెట్టగలిగాడు.

కావున ఆంధ్రులెల్లరం బలపడి ఏకైక నాయకత్వంక్రింద తీవ్రకృషిచేసిన యడల తప్పక రాష్ట్రసిద్ధి యెయినగూడ గలదని హెచ్చరించుచున్నాము.

జమీందారీ విచారణ.

ప్రకాశంపంతులవారు పశ్చిమగోదావరిలో ఉపన్యసిస్తూ జమీందారీ విచారణ సంఘం, ఏబకటి రెండుచోట్లో విచారణ జేస్తుంది శ్రమయనక అందరిని అక్కడకు రమ్మని రైతులను హెచ్చరించారు.

అసలే విచారణకమిటీ అవసరం లేదన్నారు ప్రజలు. మంత్రులు కావాలన్నారు, పట్టుబట్టారు, నియమించారు. అలాంటప్పుడు జమీందారీలుండే జిల్లాలలోనైనా జిల్లాకు ఒకటి రెండు ప్రదేశాల్లో విచారణ జరపకపోతే ఎట్లా వీలవుతుంది? మద్రాసు రాష్ట్రానికంతా ఒకటి రెండు ప్రదేశాల్లో విచారణబెట్టుకుంటే జమీందారులకు సౌకర్యమేగాని రైతులకు అననుకూలం; తీరనినష్టం.

9 మాసాలు విచారణ పడుతుందని మంత్రివర్గంవారు అభిప్రాయపడ్డప్పుడు, అన్నిజిల్లాలు తిరిగి విచారించినా నెల రోజులు పట్టని యీప్రోగ్రామును ఎందుకు లుప్తపరచవలెనో తెలియదు?

విచారణన్నప్పుడు అన్నిప్రదేశాలు స్వయంగాచూచి విచారించాలె. లేదా కమిటీనే రద్దుచేసి ఆక్టును సవరణకు పూనుకోవాలె. అంతేగాని ఈ 'తూతూ మంత్రం'తో లాభంలేదు.

రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారిచే నియమింపబడిన ఉపసంఘంవారు అన్ని జిల్లాలు తిరిగి విచారణ సలిపి ప్రభుత్వ ప్రశ్నావళిని భర్తీచేయుట! ప్రభుత్వవిచారణ సంఘంవారి ముందు పెట్టు సాక్ష్యమును పర్వరచుట మొదలగు వివరములన్నియు రైతులకు నివేదింతురు. ఈకార్యమునిమిత్తం ఈకమిటీ వారు నవంబరు 5, 6, 7 తేదులు చిత్తూరులోను 8 తేది వెంకటగిరిలోను విచారణ చేయుదురు. అంతటతపి తిరుగా 20 తేదినుండి సాగింతురు. స్థలాంతరమున ముద్రించిన ప్రోగ్రాములో కాళహస్తి

యుద్ధజ్వాలలు.

జపానుకు విజయపరంపరలు.

చీనా జపాను యుద్ధంలో జపానువారికి ప్రస్తుతం విజయము సక్రమించుచున్నది. షాంగై యుద్ధరంగములోని అయుష్పట్టులగు ప్రదేశములు జపానువారి వశమైపోయినవి. చైనాసేనలు 26 తేదిన వెనుకకు మరలిపోవుచుండగా జపానుసేనలు వారిని అన్నివైపుల ముట్టియుండిరి. చైనాసేనలకు చాల ప్రమాదకరమగు పరిస్థితులు యేర్పడుటచేత చైనాసర్వసేనానియగు చియాంగు కైషేకుగారు స్వయంగా సైనికవ్యూహములను నడపించుటకు నాంకింగు నుండి సూచౌకువచ్చిరి. షాంగై నాంకింగు రైలుమార్గపు మధ్యభాగంలో జపానుసేనలు ఆక్రమించుకొని యుండుటచేత యీ రైలుమార్గము చైనావారికి నిరుపయోగమైనది.

షాంగై నార్తుస్టేషను యందుండిన చైనాసేనలు పారిపోవుటచేత 27 తేది జపానువారి వశమైనది.

జపానుసేనలుకొన్ని చాపేహాంకూ పార్కు వైపునుండి ముందుకు వెళ్లుచున్నవి. దక్షిణపు వైపునుండి టాబాంగునుండి మరికొన్నిసేనలు షాంగైనాంకింగు రైలుమార్గమును సమీపించుచున్నవి. వెనుకకు పారిపోవుచున్నచైనాసేనలమీద జపానుసేనలు బాంబుల వర్షము కురిపించుచున్నవి.

చైనాసేనలు 71 దినముల నుండియు హోరాహోరిగ పోరాడుచు కాపాడుచుండిన చాపే 27 తేదిన జపానువారి వశమైనదనియు, "షాంగై - హాంచో షాంగై నాంకింరైలు" కూడలిస్థానము జపానువశమైనదనియు, జపానుసైన్యములకు విజయపరంపరలు చేకూరుచున్నవనియు నేటివార్తలు తెల్పుచున్నవి.

నారిమ౯గారి అరెస్టు

బొంబాయిమేయరుగ నుండినట్టియు, నుప్రసిద్ధ జాతీయనాయకులలో నొకరగు నారిమ౯ గారు 24 తేదిన బెంగుళూరులో విద్యార్థిసంఘమువారు యేర్పాటుచేసిన సభలో నుపన్యసింపవలసియుండగా ఆసభలో మాటలాడగూడదని బెంగుళూరు జిల్లామేజిస్ట్రీటు ఉత్తర్వుచేసెను. ఈ వుత్తర్వును వుల్లంఘించగా పోలీసువారువచ్చి వారిని అరెస్టుచేసిరి. వేలకొలదివిద్యార్థులు సమ్మె చేసిరి.

తర్వాతవారిని విడుదలచేయబడిరి. వారు మద్రాసువచ్చి కలకత్తాకు వెళ్లిరి. బహుశా 4 తేదిబాట్లివాలా కేసుకు నెల్లూరువత్తురు.

నవంబరు 18, వెంకటగిరి 19 తేది అని యున్నది. ఆ ప్రోగ్రాం 5, 6, 7, 8 తేదులకు మార్చబడినది. కావున గమనింతురుగాక.

——

మారుటోరియవారము.

నవంబరు 1 నుండి 7 వరకు

మారుటోరియ వారము నవంబరు 1 తేది నుండి 7 వరకు ప్రతిపల్లె, ప్రతిపట్టణంలో జరిపి వేనకు వేలుఖిలిగ్రాసములు, విజ్ఞప్తులు ప్రభుత్వమునకు పంపవలెను.

జమీ౯రైతు విచారణ.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిచే నియమింపబడిన విచారణ సబ్‌కమిటీవారుఈక్రింది కార్యక్రమ ప్రకారం విచారణ ప్రారంభింతురు. రైతులెల్లరు ఆయాసెంటర్ల కరుదెంచి వలయు సంజాయిషీని యివ్వవలె.

విచారణ ప్రోగ్రాం.

5—11—937	పగలు 12 గంటకు	పుత్తూరు
	రాత్రి	నగరి—తిరుత్తని-
6—11—937	ఉదయం	అత్తిమాంజేరి
	మధ్యాహ్నం	కాశ్వేటినగరం
	రాత్రి-	శ్రీకాళహస్తి
7—11—937	ఉదయం	శ్రీకాళహస్తి
	రాత్రి	వెంకటగిరి
8—11—37		వెంకటగిరి.

తర్వాత ప్రోగ్రాం 20 తేదినుండి జరుపబడును.

నెల్లూరు జిల్లా రాజకీయ మహాసభ.

నెల్లూరుజిల్లా రాజకీయమహాసభ నవంబరు నెల మొదటివారములో జరుపవలయునని ఏర్పాట్లు చేయుచున్నాము.

కాంగ్రెసునాయకులు కామ్రేడు జయప్రకాశ నారాయణగారు యీమహాసభప్రారంభోత్సవము జరుప నంగీకరించిరి.

మన్నేపల్లి హనుమంతరావు,
ముత్తరాజు గోపాలరావు,
—— కార్యదర్శులు.

పాదిలి గ్రామాధికార్లు.

వారసత్వవిషయమై తగిన ఆందోళన చేయుటనుగూర్చి ఆలోచించుటకు పాదిలిదివిజి గ్రామాధికార్లంతా నవంబరు 10 తేది పాదిలిలో సమావేశం కావలెనని కోరుచున్నాను

యల్లంరాజు వెంకటశివయ్య,
మాదాలవారిపాళెం కరణం.

నెల్లూరు పోలీసు సూపరెంటు ఉత్తర్వు.

దొంగలభయము బొత్తిగా ఎక్కువుగవుండని రాత్రిపూట 11 గంటలనైన 5 గంటలలోపల వీధులలో నడచువారు అనుమానింపబడినచో తృప్తికరమగు సంజాయిషి యివ్వవలెననియు, లేనిచో అరెస్టుచేయబడుదురనియు, జిల్లాపోలీసు సూపరెంటుగారు 2 రోజులక్రితము ఉత్తర్వు గావించి దండోరాచేయించిరి.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ద్వితీయవార్షిక సమావేశం 6-11-37 తే౹ వుదయం 7 గంటలకు నెల్లూరులో పార్టి కార్యాలయమున జరుగును.

——

నెల్లూరుజిల్లా యువజన మహాసభ 7-11-37 తేది జరుగును. జయప్రకాశ్ నారాయణగారు వచ్చెదరు.

——

నెల్లూరు ముచ్చట్లు.

విమర్శకుడు.

పంచాయతీ ఆఫీసరు.

రాపూరుతాలూకా కట్టెపూడి పంచాయతీ ప్రెసిడెంటు ఎలెక్షను 11-10-37 తేది నిర్ణయించి పోకుండా వెంగించారటు ఏ? ఇంటిపేమ గజ్జాఖంపబడలేదా సాహెబుగారూ!

◆ ◆ ◆

సాతుబోర్డుగారూ!

సెక్రటరిగారు ఒంటిగంటకు ఆఫీసుకొస్తారట. పంతులవారికి యీవారుక రామచంద్రారెడ్డి ప్రెసిడెంటుగా ఉన్నరివాల్లోకూడా ఉన్నదేనట. అందువల్లనే రెడ్డిగారు వేళకువచ్చి కాల్స్ని ఒకటికి రెండుమార్లు పరీక్షించి సెక్రటరిగారి పేరుకూడా ఆటెండెన్సు రిజష్టర్లో ఎక్కించారట. పెర్లేటివారు అంతలోకుంటిరికదు; వైస్ ప్రెసిడెంటుగారన్నా యీలాంటి విషయాలు గమనించడానికి పరున్నలేకంటారా? సెక్రటరిగారే ఒంటిగంటకొస్తే! ఇక గుమాస్తాలు ముందుగా ఎందుకొస్తారు? అసలు ముందుగా ఎందుకురావాలో? చెప్పండిమరి!

◆ ◆ ◆

పర్మినెంటు ఫండు.

దేముడుధర్మాన యీనాటికి కుదటుబడ్డది. పాతడైరెక్టర్లంతా తొలగడం, కొత్తవారు, ప్రజల కంటికి కాలేవారు, రెండేసికేలు డిపాజిటుకేసేవారు రావడం అదృష్టం. శాశ్వితలాభదాయకంగా పదికాలాలపాటు వర్ధిల్లుగాక.

◆ ◆ ◆

మునిసిపల్ చెత్త.

సభ్యుడు శేమ్యుకోడుక్కు మేస్త్రీ ఉద్యోగం యిస్తారని నేలంజిల్లా రేడియోవార్త. అబ్బాయి నాయుడుగారి హిస్టరీ ప్రకారం ఇది స్వార్థం క్రిందకు రాదంటారు.

అంచవాల శేషయ్య:—అల్లుడిని సంవత్సరం వాడు మేస్త్రీపనిలో చొప్పించాడు. ఇది గురుదళ; తప్పక గుమాస్తా అవుతాడని ప్రశ్నకుడు క. రామయ్యకూడా అంటున్నాడు. భూసురాశీర్వాదంకూడా ఉంది:—

సి.వి. నరసింహారావు:—మీరు అపరశిబి; పరార్థమేగాని స్వార్థము మందుకులేదు. ఒకతమ్ముడు మునిసిపల్ టీచరు, ఒకతమ్ముడు మునిపల్ ఉపాధ్యాయుడు. ఇక యీ కుటుంబములో మైనరు తీరి ఉద్యోగార్హులైన మగపురుషు లెవ్వరూలేరు. కాబట్టి ఇక నిర్దాక్షిణ్యంగా మెలగడానికి సిద్ధంగాఉన్నాడు తమ్ముల ఉద్యోగం పోయినాయిస్తే. కాని పంతులవారిసేవను అర్థంచేసుకోలేని కొంటు ప్రజలు విమర్శిస్తారు. ఏంచేస్తాం? దేశంయింకా పరిపక్వానికి రాలేదు.

◆ ◆ ◆

కుదేరాపుపేట మగపిల్లలస్కూలు అవరణంలో ఒకక్రైస్తవ వ్యక్తి కాపురమున్నాడట-పావమ్మంపే పొదట ఆశ్రమంలోని డాక్టరు సత్యనారాయణమాదిరి. కమిషనరు అన్నివిధాలవిసికి పోలీసుఫోర్సుతో అంపకాలుచెయ్యమని ఉత్తర్వు శేసినాడట. చేరు ...పాలిటని పాలిస్తున్న రెడ్డిగారు ఆ శాకిరాలు తిరుగా నివ్వకపాతి సి.ఎ. నరసింహారావును పంపి విచారించి రిపోర్టు చేయమన్నారట- ఎలెక్షను దినాల్లో ఉత్తర్వులంతా ఈలాగనే ఉంటవంటారు పెనుకటి పేరు మేనులంతా.

◆ ◆ ◆

జమీన్ రైతు విచారణ సంఘం.

బెజవాడలో 27 తేది కూడినది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిచే నియమింపబడిన "జమీందారీ విచారణోప సంఘము" 27-10-37 తేది పగలు 2 గం॥కు సమావేశము కాబడినది. హాజరైన సభ్యులు.

(1) భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు

(2) గొట్టిపాటి బ్రంహ్మయ్యగారు

(3) వేమవరపు రామదాసుపంతులుగారు

(4) ఆర్. బి. రామకృష్ణరాజుగారు

(5) రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారు

(6) నెల్లూరు వెంకట్రామానాయుడు

తీర్మానాలు—

(1) ప్రభుత్వ ఉపసంఘమువారిచే ప్రచురింపబడిన ప్రశ్నావళిని విపులపరచి జవాబుల నిమిత్తం ప్రకటించవలెను.

(2) మారుటోరియం బిల్లులో 1928 సం॥కు దరిమిల్లా జమీందారీలలో హెచ్చింపబడిన శిస్తుల నన్నిటినికూడ వసూలుపరచకుండా నిలుపుదల చేయవలెనని ప్రభుత్వమును కోరవలెను.

(3) ఈ యుపసంఘంవారు వెంటనే జమీందారీలుండే 8 తెనుగు జిల్లాలలో సంచారంచేసి విచారణజరిపి ప్రశ్నావళిని భర్తీచేయించి పంపవలెను. ప్రభుత్వ ఉపసంఘంవారి విచారణకు వలయు సాధనసంపత్తిని సమకూర్చవలెను.

(4) మదనపల్లి న్యాయవాది యి. శీతారామయ్యగారిని యీసంఘ సభ్యుడుగా కోఆప్టు చేసుకోవడమైనది.

(5) ఈ సంఘమునకు కార్యదర్శి రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారిని ఎన్నుకొనుటకును, ఈసంఘము ఆఫీసు కొవ్వూరులో ఉంచుటకును తీర్మానించడమైనది.

ఇవి ముఖ్యతీర్మానాలు. ఈ సంఘసభ్యులగు రామదాసుపంతులు, మందేశ్వరశర్మ, ఆర్. బి. రామకృష్ణరాజు, వెంకట్రామానాయుడు గార్లు నవంబరు 5,6,7 తేదులు చిత్తూరుజిల్లాలోను 8 తేది వెంకటగిరిలోను, విచారణ ప్రారంభింతురు

ఒక విలేఖరి.

శాసనసభ.

మారుటోరియాన్ని గూర్చి ఆలోచించడానికి మద్రాసు శాసనసభ నవంబరు మూడోవారం జరుగుతుందని తెలుస్తున్నది. బహుశా నవంబరు 22 తేదిన ప్రారంభింపవచ్చునని కొందరంటారు.

ఉత్తరభోర్డు వైస్.

చెంచయ్యనాయుడుగారికి పదవు ఒక్కొకచే డెలిగేట్ చేస్తున్నాడనీ, పార్టీవారే మనుకొన్నా నాయుడుగారికి సంతృప్తి కరంగానే ఉందనీ, గోవిందన్నకూడ విశ్వాసరాహిత్య ప్రయత్నముంటే ముందుగానే రాజీనామా పెడతాడని అల్లూరువార్త. ఇక వైస్- ప్రెసిడెంటుగారి చిత్తంబు రాజోత్తమా!

◆ ◆ ◆

పార్టీ మీటింగు.

జిల్లాబోర్డు కాంగ్రెసుపార్టీ మీటింగు 3 తేది దేవరపల్లివారి దివాణంలో కూడనున్నదని రూఢమగువార్త. పార్టీసమావేశాలు వీరికొత్త, ఆజీర్ణంచేసి ఏం కొంపములుగుతుందోనని భయపడతాడు మా పెరుమాళ్లయ్య.

రాయప్రోలు-జాషువ.

హైదరాబాదు రసికులు జాషువాకవిగార్ని సన్మానించేసభకు రాయప్రోలు సుబ్బారావుగారు అధ్యక్షతవహించారట- ఆ యధ్యక్షులవార్ని గూర్చి జాషువపలుకు:—

మ॥ జడకుచ్చుల్ నవరించి వాఙ్మయ
సుధాన్యం దిద్ది వయ్యారపుం
నడకల్ నేరిపి తెల్గుతోటల ఘరానా
దోలలందుంచి యీ
చెడు నాచార్యులు సుబ్బరాయ
కవిరాట్ సింహంబు నేడీసభం
నడుపంబూనె నికేమికావలయు
సన్మానంబు మాబోంట్లకుం.

ఆంధ్ర కాంగ్రేసు సభ్యులు.

తూర్పుకృష్ణా	...	35000
పశ్చిమకృష్ణా	...	44000
తూర్పుగోదావరి	...	85000
పశ్చిమగోదావరి	...	40000
గుంటూరుజిల్లా	...	77000
నెల్లూరు	...	11000
చిత్తూరు	...	8000

వివరాలింకా పూర్తిగా తెలియలేదు. ఆంధ్రదేశం మొత్తం 8½ లక్షల సభ్యులున్నారని తెలుస్తుంది.

నెల్లూరు దేవాలయ కమిటి

నెల్లూరుజిల్లా దేవాలయ అడ్వయిజరి కమిటీకి యీ క్రిందివారిని సభ్యులుగా నియమించిరి.

(1) బత్తిన పెరుమాళ్లనాయుడుగారు

(2) రేబూరు సుబ్బరామరెడ్డిగారు

(3) ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు

(4) బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు

(5) వంగోల్లు కోదండరామిరెడ్డిగారు

(6) వేమన అక్కపనాయుడుగారు

(7) గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డిగారు

(8) మేనకూరు శీతారామిరెడ్డిగారు

(9) ఓశేటి ఆదినారాయణశెట్టిగారు

(10) యం. ఎ. అబ్బాయినాయుడుగారు

(11) శివారెడ్డిగారు

(12) కాటంరెడ్డి రామిరెడ్డిగారు

(13) నెల్లూరుదేవాలయ యిన్‌స్పెక్టరు

(14) కావలిదేవాలయ యిన్‌స్పెక్టరు.

ఈకమిటీకి బత్తిన పెరుమాళ్ల నాయుడుగారు అధ్యక్షులుగా నిర్ణయించిరి.

విజయనగరం రాజాగారి ఆత్మహత్య

విజయనగరం మహారాజాగారు శ్రీ అలక నారాయణరాజ గజపతిరాజ బహద్దరువారు కొంతకాలమునుండి ఊపిరితిత్తుల క్షయవ్యాధివలన బాధపడుచు మద్రాసునందు కింగుజార్జి హాస్పిటలుకుచేరిన డా॥ ఆర్. విశ్వనాథంగారివద్ద మేనెలనుండి చికిత్స పొందుచున్నారు. జబ్బుకుదరదనే నిస్పృహచెంది వీరు 26 తేది తెల్లవారుజామున 80 అడుగుల ఎత్తు మేడమీదనుండి క్రిందపడి మరణించిరి. యింటున్న డాక్టరు, నర్సు, రాజాగారి తల్లి తదితరులు సాక్ష్యమువలన రాజాగారు జబ్బు కుదరదనే నిశ్చయముచే ఆత్మహత్య చేసుకొనెదననియు, 15 రోజులనుండి చెప్పుచుండెననియు, పాయిజను పోవుటకు యింజక్షను యివ్వవలెనని డాక్టరునుకూడా అడిగెననియు తేలెను.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రానికి ఆంధ్ర ప్రముఖుల గర్జనలు.

1-ఠ పేజీ తొరక.

గా॥ హరిసర్వోత్తమరావుగారు

రాష్ట్రసంపాదనకై పర్యాయలవారు, రాయలసీమవారు కలసి పనిచేయవలయును.

న్యాపతి సుబ్బరావుగారు

రాయలసీమవారిని తృప్తిపరచాలంటే వారితో సంప్రదించి, వారి కోరకలను అంగీకరించి వారిని మనవైపునకు త్రిప్పుకోవలెను. కాంగ్రెసువారు అధికారానికవస్తే ఈసమస్య పరిష్కారం అవుతుందని అందరుతలంచిరి. కాని కాంగ్రెసు మంత్రుల నడత, చిహ్నాలు చూస్తే ఈ ఆశ అంతరించినట్లు చెప్పవలసివున్నది.

రామకృష్ణరాజుగారు

ఈ ఉద్యమము లేవదీస్తే అసెంబ్లీ కాంగ్రెసు పక్షంలో కొంత భేదాభిప్రాయం, చీలికలు ఏర్పడవచ్చును. మనఃస్పర్థలు కలుగవచ్చును. కాన ఈ ఉద్యమానికి ఇది సమయంకాదని నా అభిప్రాయం.

కొండా వెంకటప్పయ్య పంతులుగారు.

ప్రస్తుతం మనకు రాష్ట్రస్వాతంత్ర్యం ఇవ్వబడదంచేత ఇప్పుడే గట్టిగ ఈ ఉద్యమం జరపడం అవసరమని నా అభిప్రాయం. భాషా ప్రయుక్త రాష్ట్రము లేర్పడుట అత్యవసరం.

ఈమపుగంటి వెంకటరత్నమ్మగారు

బొబ్బిలిరాజాగారు లండనుకువెళ్లి, ఆంధ్రరాష్ట్రం అవసరమని వాదించి మద్రాసుకువచ్చి ప్రధానమంత్రికాగానే అభిప్రాయం మార్చుకొన్నారు ఇప్పుడు కాంగ్రెసుమంత్రులుకూడ అదేవిధంగ చెపుతున్నారు. అవసరమైనచో ఆంధ్రజిల్లాల ప్రతినిధులు ఈ సమస్యనిమిత్తమై తమ సభ్యత్వములకు రాజీనామాలిచ్చి మరల ఎన్నికలయందు ఈసమస్యను ప్రధానాంశముగ ప్రకటించి పోటీచేయ సిద్ధపడవలెనని హెచ్చరిస్తున్నారు.

బాట్లివాలా కేసు.

4-11-37 తేదికి నెల్లూరు సెషన్సుకోర్టులో విచారణ. డిఫెన్సుసాక్షులను మద్రాసుప్రధాన మంత్రి గా॥ రాజగోపాలాచారిగారిని వగైరా మంత్రి రామునినీసనగారిని కోరగా వీరిసాక్ష్యమవసరమాఅని కోర్టులో వాదనజరిగెను. ఈవిషయమునుగురించి తీర్పుచెప్పబడును.

బాట్లివాలాగారు ప్రస్తుతము కాంగ్రెసుకమిటీ సమావేశము జరుగు కలకత్తాలో యున్నారు.

నెల్లూరుమునిసిపల్ సమావేశము.

26 తేది ఛేర్మను ఏ.సి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగెను. దివంగతులైన మాదభూషి నరసింహాచారిగారి పట్ల సానుభూతి తీర్మానముగావించిరి. కొంతకాలము సభా కార్యం నిలిపివైచిరి.

House for Sale.

నెల్లూరుటవున్ తిప్పరాజావారివీధిలో ఆంజనేయస్వామివారిదేవాలయమునకు ఎదురుగావుండే డోరునెం 188 యిల్లుఖాళీస్థలము సుమారు 100 అంకణములు అమ్మబడును. కొనువారు ఈ క్రింది చిరునామాకు వ్రాసికనుక్కోవచ్చును.

వెన్నెలకంటి గోపాలరావు,

ప్లీడరు, కనిగిరి.

పట్టాభిషేకోదంతాలు.

ఈపట్టాభిషేకానికి షుమారు ఇరవైవేలు ఖర్చుఅయిందని అంతరంగికులంటారు. ఈఖర్చు రైతులమీదవేసితే ఎంతలాభకారిగా ఉండేది? అబ్బే! అలాటిపత్కార్యాలు చేయరుగా వారు.

* * *

నవరులమొత్తం జరు వాలుగువేలట.

* * *

గవర్నరుబంధిన- గారు కవిన్యూబోర్డుమెంబరు గారు ప్రత్యేకమనిషిచేత బంపిన "ఖిల్లతు" ఆనే ఉడుపుల షుమారు రు 600 ల క్రయం చేయగల విగా ఉంటవి.

* * *

ఇందుకుగా రు 600 లు ప్రభుత్వానికి చెల్లింపవలెనట. ప్రభుత్వఉత్తర్వుమేరకు జమీందారు గారు రు 600 లు వెంకటగిరి గవర్నమెంటు ఖజానాలో తే 15 ది జమకట్టినారట- ఆఉడుపులకు ప్రభుత్వంవారు జమీందారుకు చదివిస్తే- ఈడబ్బు ను జమీందారుగారు ప్రభుత్వానికి చదివిస్తారు. ఒకవిధంగా ఆమొత్తం ఉడుపుల క్రయానికని మనమనుకోవచ్చుగాని ప్రభుత్వ ఉత్తర్వుగాని, ఆవాది ఆధారంగాని అలా స్పష్టంగాలేదు.

* * *

సింహాసనమని పిలవబడే కుర్చీవెనుక వెంకటగిరి మూలపురుషులనుండి ఆర్కాటు నవాబు ఆప పాదించాడనీ, ఆ నవాబుసొత్తులక్రింద ప్రభుత్వం వారు మద్రాసులో దీన్ని వేలంవేస్తుంటే గుండు దెబ్బతో అడవిలో చనిపోయిన శేటు మహారాజాగారి తండ్రి 22 వేలకు కొన్నాడని తెలుస్తున్నది.

* * *

వెంకటగిరి వెలమలు 'పద్మనాయకసంఘం' తరఫున సన్మానం సమర్పించుకోడానికిపోతే ఉత్సవదానికి అనవాలివ్వలేదని వారిలో వారి గుసగుసలు- రాజబంధువులకు చేయవలసిన మర్యాదేనా ఇది?

* * *

దర్బారులో నగరపిల్లకాయలకు ముందు, రాజబంధువులకు వెనుకసీట్లు అరేంజిచేసినారని ఒక సొద్దు; తెలిస్తే గోపాలయ్యకు కోపమొస్తుందని భయమట!

* * *

పట్టాభిషేకానికి ఆశాలావారాప్రజలు తక్కువే గాని ఇతరచోట్లనుండి ,జాస్తివచ్చారు. నాగరకవంతమనకొసే నెల్లూరు కోవూరు తాలూకా ప్రజలే చాలమంది వచ్చారట— వచ్చినప్రజను అతుమందికి అంచనాలేరారు.

పాపం! తిండిలేదుగదా! మంచినీళ్లుగూడా లేక మలమల మాడిపోయినారయా!

ఈతప్పు బుద్ధిలేని వెర్రిప్రజలదా? జమీందారుదా? పిలిచినవారికి పెట్టడానికి చేవలేకపోతే ఈ పిలవనిమాకంతా ఎందుకు ఆర్భాటపెట్టడం? నోటికొవ్వుగదూ!

* * *

మంత్రులందరు వస్తారని వరంతపెట్టినందున విశేషం ప్రజలొచ్చారు. మంత్రులు రాలేదు గాని ఒకమంత్రి వద్దనుండిమాత్రం టెలిగ్రాం వచ్చిందట "ఏ. సారీ" అని.

* * *

16 తేది జరిపిన దర్బారుకు సన్మానాలు వారు, వజ్రవారు వచ్చారట. సన్మానాలు ఆవు ఉండగానే వజ్రవారినిమాత్రం గౌరవించి నిలిపి

దర్శి డివిజన్ జమీన్ రైతుల మహాసభ తీర్మానములు.

(గత సంచిక తరువాయి.)

జమీన్ రైతు రిలీఫు బిల్లులు, 1937 జూన్ ఆఖరువరకు పూర్తిగా రద్దుగావలెననియు తక్కిన ఋణపరిష్కార విషయంలో ఋణగ్రస్తుల మీద 0-4-0 కంటె వడ్డీరేటుమించి కట్టియివ్వ నక్కరలేదనియు, రైతు ఋణపరిష్కారము ప్రభుత్వమువారేచేసి ఋణదాతలకు, 0-4-0 రేటుతో ప్రభుత్వమె డిబెంచర్లనుయిచ్చి 60 సంవత్సరముల సమానవాయిదాలలో వసూలుచేయవలసినదనియు, యీ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

16. మాలకొండ్రగ్రామములోని ఆసుపత్రికిగాను జిల్లాబోర్డువారు, సం॥ 1 కి షుమారు రు 860-0-0 లు గ్రాంటు యిచ్చుచున్నారు. ఆగ్రామము ఒక మారుమూలలోయున్నందున్ను, సదరు గ్రాంటును ముండ్లమూరునందు ఆసుపత్రిని స్థాపించి దానికి యిచ్చినయెడల ప్రజలకు అందుబాటులోనుండి సౌఖ్యముగానుండునని యీసభవారు జిల్లాబోర్డు వారిని ప్రార్థించుచున్నారు.

17. కార్మికకర్షక సేవకులగు, కాంగ్రెసువాది శ్రీ బాట్లీవాలా, కృష్ణపిళ్లగారల నీ సమయమున, కాంగ్రెసు మంత్రివర్గమువారే నిర్బంధించుట సమంజసముకాదనియు, సభవారు తలంచుచు త్వరగా వారిని విడుదలచేయవలసినదని యీ సభవారు మంత్రివర్గమును కోరుచున్నారు.

18. జాయింటు పట్టాలను వెంటనే రద్దుచేయించి, ప్రతిరైతునకు త్వరితంగా సింగిల్ పట్టా యిప్పించవలయుననియు, రైతుల చేవ్రాళ్లు వ్రేలిముద్రలు, పైపాకీసంతకాలులేని, పట్టానామాలు చెల్లనివ్వరాదనియు, ప్రభుత్వమును కోరుచు తమ కిష్టములేని నష్టకారణమైన క్రొత్తవరత్తుల మాపు పట్టాలను రైతుసంఘ సలహాలేనిది, అంగీకరించరాదని రైతులను యీసభవారు హెచ్చరించుచున్నారు.

19. దొనకొండ గ్రామంలోవుండిన శ్రీ గంగాభవాని అమ్మవారి దేవాలయ పూర్వపు ట్రస్టీలు, మోటాటి వెంకటసుబ్బారెడ్డి, మోటాటి గంగిరెడ్డి కాశాల రామిరెడ్డిగారలై యున్నారు. కాని యిపుడు ఎండోమెంటు బోర్డువారు రైతులకు వ్యతిరేకముగాయుండే వారున్నూ ఎస్టేటు కరణమున్నూ అయివున్న దొనకొండ లింగరాజు గారిని ట్రస్టీగా యేర్పాటుచేసినారుగాన, సదరు లింగరాజుగారిని తొలగించి పూర్వపువారినే ట్రస్టీలగా ఏర్పాటు చేయవలసినగా ప్రభుత్వమును యీ సభవారు గోరుచున్నారు.

20. దరిశికి పడమటి భాగములో రోడ్లు పొత్తిగా తక్కువగాన దరిశినుండి కుర్చేటికి పాయేరోడ్డు 4 వ మైలు వద్దనుండి దొనకొండ రైలుస్టేషనువరకు ఒకరోడ్డున్నూ, కుర్చేడునుండి దొనకొండ పాత్యేమార్గంలోనుండు చింతలచెర్వు దగ్గరనుండు రోడ్డులో కలియునటుల ఒకరోడ్డున్నూ, వేయించవలసినదని నెల్లూరు జిల్లాబోర్డువారిని, గుంటూరు జిల్లాబోర్డువారిని ప్రభుత్వమును యీసభవారు ప్రార్థించుచున్నారు.

ఆ త్రిసన్మానపత్రాలవార్ని మాత్రం మెడ బట్టి తోశారట. ఔను! లక్ష్మీప్రసన్నానిరుండే మర్యాద సరస్వతి ప్రసన్నానికుంటుందా?

—రహస్యవేది.

కోవూరు మర్డరుకేసు.

నెల్లూరుకు మూడుమైళ్లదూరానవుండే కోవూరులో 18 తేది షుమారు 12 గం॥ ల ప్రాంతాన ఒకమర్డరుజరిగింది.

చంపబడ్డతను కోవూరుతాలూకా ఆఫీసుప్రక్కన పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరు యింటికి ఎదుట కమ్మరపనిచేసే గౌస్ అనే మహమ్మదీయుడు. వయస్సు షుమారు 30 సం॥

ఆరోజు షుమారు 12 గం॥ లకు 6 రాత్రి తాలూకాఆఫీసుకు పడమర పర్లాంగు దూరాన కాలవలో ఈతేరంపడియున్నాదని అప్పుడే వెళ్లి శవాన్నితీసి దర్యాప్తుచేశారు. పోస్టుమార్టంలో గొంతునులిమినట్టు ఉన్నదని గుర్తించారట—

యీ సందర్భంలో తాలూకాజమాను వెల్లంకొండ వెంకటప్పయ్య కుమార్తెలు 20 సం॥ షుమారు వయస్సుగల కృష్ణమ్మ, ఆమెచెల్లెలు షుమారు 18 సం॥ల వయస్సుగల వెంకటసుబ్బమ్మ అను యిద్దరుస్త్రీలను—నెల్లూరు పత్తేఖాన్ పేట కాపురస్తుడు మునిసిపల్ మేస్త్రీ వీరాసామిని అరెస్టుచేసియున్నారు. కేసు పోలీసువిచారణలో నున్నది. ఇంకా చార్జిషీటు పెట్టలేదు.

కోవూరు 26-10-37 —ఒకవిలేఖరి.

2పిడుగులు 3 మనుష్యులు

తే28-10-37ది తడ ప్రాంతం మాంబట్టుగ్రామములో ఒకహరిజనస్త్రీ కట్టెలు ఏరుకొను చుండగా పిడుగు ఆమెమీదబడి మరణించినదనియు మరియొక హరిజనుడికి అడాల్‌లో ఒక్క కాలినదనియు తెలుస్తున్నది,

కోవూరుతాలూకా నాగలారంవద్దగూడా టీటికావలికాయుచు వర్షానికి గూడలోనున్న తండ్రికొడుకు యిద్దరిమీదబడి ఇద్దరు చచ్చారనిగూడ తెలుస్తున్నది.

కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాలు నె 280/1937

వాది:— సోమినేని వెంకటసుబ్బానాయుడు

ప్రతివాది:—నువ్వూరి శంకరయ్య

ఈ నెంబరున వాని ప్రతివాదిమీద ప్రాంసరినోటుబాకీ లావాదేవిలెక్కబాకీ తాలూకు చెల్లుపోమనిల్వబాకీ తాలూకు రు 138-2-0 లకు దావా చేసియున్నాడు. నోటీసు కు గాను తే 1-11-37 దీకి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణయున్నయడల హైవాయిదాకు ప్రతివాది హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల ప్రతివాది పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

యం. వెంకటనారాయణయ్య.
వాది ప్లీడరు.

నెహ్రూ - ఆత్మకథ.

ముదిగంటి జగన్నశాస్త్రిగారి అనువాదము.



ఖద్దరు బైండు
900 పేజీలు
5 ఫోటోలు
వెల రు 3-0-0.

వివరాలకు:-
సారథి,
జమీన్ రైతు,
నెల్లూరు.

మరా:- రు 3-8-0 లు మనియార్డరు చేసినచో పుస్తకము రైలు పార్సిలుగా పంపబడును. జమీన్ రైతు ఏజంట్లు ఉన్నచోట్ల ఖర్చులులేక పంపబడును.

రత్నపురుష లేహ్యాం.

ఏ కారణవల్ల వచ్చినా - యింతకాలమునుండి ఉన్నదైనను - ఏమందువల్ల తగ్గనిదైనను - శుక్లనష్టమును మాలేహ్యంవల్ల తగ్గిబలముచేసినదని అనేకులవల్ల యోగ్యతా పత్రములుపొంది ఉన్నాను. వెలకొలములమందు పోస్టుసహా రు 2-8-0 లు


వసంత కుసుమాకరం

మూత్రవ్యాధులు - కుసుమవ్యాధులు మేహములు, తగ్గించు రాకొమథము తులం రు 16 లు.

శ్రీపట్టాభిరామ వైద్యశాల.
రాయవరము,
తూర్పుగోదావరిజిల్లా.

ప్రతి మనుజునికి బలము కావలెనేనా వున్నది? Break Pillsనే వాడవలె.


స్త్రీ పురుషుల కానందమిచ్చును.



ఇందు రసవిషాదులు చేర్చక కస్తూరి, బంగారు, గొప్ప యోగీశ్వరులవద్ద గ్రహించిన హిమాలయ పర్వత మూలికలతో సుఖమనోసగుటకు, ముసలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి సంతానప్రాప్తిని కలిగించుటకు పురికొల్పుటకు ప్రయత్నించి ఈయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సంశయించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో దబ్బు వాపసు చేరును. దీని అద్భుత గుణమెంత అరగంటలో తెలియును. చూచెదరేల తక్షణమే వ్రాసి దీని గుణమును పరిశీలింపుడు.

60 మాత్రలు సీసా రు. శాంపిలు 30 మాత్రలు 8.
కోరినచో క్యాటలాగు యిచ్చాం.
డాక్టరు. ఎ. సాంబమూర్తి, చికాకోలు.

మోసపోకుడు. అనేకాంగ్లాయుర్వేద డాక్టరు లామోదించిన వైద్యం పెంచల నారసింహాని



పెంచలస్ చరరంజన్ (రిజిష్టర్డు)

ఇద్యాది ఒక్కపూటలో తామర, తెల్ల, గజ్జి, ఎంగిలిచిదుము, కరపాణి, సెగగడ్డలు, కాళ్లపగుళ్లు దురదపొడలు గుణమియ్యకున్న సొమ్ము వాపసు. వెల డబ్బీ 0-4-0.

చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్, నెల్లూరు.

చూచికొనుడు.

వెంకటగిరి రాజాగారికి

(1) తమ ఎస్టేటులోని గ్రామాలలో పల్లెకంచెలు యినాముగా ఇచ్చి ఇనాందారులకు దఖల్ పట్టి దఖలు దారీకు చేయుంచేటప్పుడు దఖల్ దారీలో తాము దఖల్ పర్చేటప్పుడు వున్న రీతిగా సాగుబడికి గాను లేకుండా కంచెను అలాగుంచేయవలెనని కండిషనాయినా లేక ఉన్నవిగాని పశువులతో యిస్తావున్నారే ఆ పశువులు అమల్లో వున్నట్లా లేక రద్దు అయినట్లా?

(2) ఆ పశువులు అమల్లోవున్నట్లు అయితే సన్ 1344,45,46 ఫసలీలకు దరిశిడివిజన్ ఇలాకా గుడిపాడుగ్రామ కర్ణం గోపాలుని లక్ష్మీనరసింహాచార్యులుగారికి ఇనాముగా యిచ్చివుండగా 1346 ఫసలీ అఖరు కాకముందే కంచె యావత్తు దున్నించి సాగుచేయబడింది ఆ వివరమైన రేవున్ను విచారించివారా లేక పశువుల ప్రకారం కరణంగారివల్ల రేవున్ను నష్టానికి వుంచినారా లేక కరణంగారికే సర్వముక్తాయనామా వున్నదా? 46 ఫసలీ కంచె సాగుబడి శిఖ వచ్చినదా?

(3) కర్ణంగారి సర్వముక్తాయనామా యిచ్చి వున్నచో అన్నము లేక మలమలమాడి నశ్చే ఈ రీతి రైతులయొక్క యేము మేతలేక అల్లాడు యీ 1500 పశువులయొక్క మెంబర్ రాజా గారికి తెలిసి ఇంకా ఉదాసీనపాలు చేయవలెని యీ కంచెను దరఖాస్తు దాఖలుచేసుకున్నారా లేక మధ్యనవున్న వారి తప్పు కారణమా?

(4) ఇంతటివైనా రాజా గారు యీ కంచె దరఖాస్తు కాన్సల్ చేయుస్తూ మాపురాతన హక్కుగల కంచెను మాకు ఉండునట్లుగున్నా ఉత్తర్వులు కరుణించి మేతలేక అల్లాడు మా 1500 రండల పశువుల కష్టమున్నూ ఆ పశువుల యొక్క ఘోష మాడలేక అల్లాడు మా ప్రజల యొక్క ఘోషయున్ను నివృత్తి చేయగలరా?

—దరిశిడివిజన్ రైతు.

వెంకటగిరి పట్టాభిషేకం

పెల్లూరువారికి తగినశాస్తి

పెల్లూరుతాలూకా రైతులు పోష్టుద్వారానున్నూ, ఆహ్వానించిన ముఖ్యరైతుల ద్వారానున్నూ సమర్పించుకొన్న వినతిపత్రాల తిరస్కరించారట- వాటిలో రైతుల కష్టసుఖాలు వ్రాసుకొన్నారు. అది చట్టప్రకారం నేరం- వినతిపత్రమంటే అవగుణాలన్నిటీ గుణాలక్రింద చెప్తూ నీవు యింద్రుడివి, చంద్రుడువని పొగిడేదానేరవినతిపత్రమంటారు. అలా వ్రాయనందువల్ల తగిన శాస్తి జరిగింది పెల్లూరు తాలూకావారికే.

—ఒంగోలు విలేఖరి.

బుచ్చి—కబుర్లు.

బుచ్చి హెడ్‌మాస్టర్ గారికి ఉపాధ్యాయ వర్గంవారికీ మెమోరాండం యిచ్చారనీ, సెలవింకో, దిబ్బిగొట్టో తిరుగా విత్‌డ్రా చేయించారనీ, హెడ్‌మాస్టర్ సందు ఉపాధ్యాయుల సందు గర్భంలో ఎడోపల్లటుందనీ, పెద్దపక్కవారు శక్తిగారి పాలారంలో పహారాయిస్తున్నారనీ, చిన్నయ్యవారు గోయిందన్న పాతస్నేహితుని పాలారం కాస్తున్నారని, మద్దిరెట్టు గుసగుసలు—

ప్రెసిడెంటున్నగారూ! ఈ కథాక్రమంబేమిటో కొంచెం విచారిస్తారా?

—యదార్థవాది.

కర్షక విలాపము

లింగము నారాయణరావుగారు.

ఎండ యాకలి బాధ
కొండ పగ జీవులై
యుండి పండించినా
తిండికే కఱవయ్యె
కర్షకార్తిని దీర్చరే
మంత్రులీ
కార్యంబు నూహింపరే

శిస్తు ఋణబాధ పెన
స్తుప్తి జేయుచునుండె
కాస్త మాస్తో బాగు
శేస్తేను మనియుంట
కర్షకార్తిని దీర్చరే
మంత్రులీ
కార్యంబు నూహింపరే

ఎస్టేటు పాలనము
నష్ట దాయకమందు
స్పష్ట పరచితిమి మీ
యిష్టమే యిటుపైని
కర్షకార్తిని దీర్చరే
మంత్రులీ
కార్యంబు నూహింపరే

లంచాలు, కుంచాలు
పెంచుచుంటున్నాయి
గాంచి, రాసించి తోల
గించి తేసే బువ్వ
కర్షకార్తిని దీర్చరే
మంత్రులీ
కార్యంబు నూహింపరే

పనిబూని మా మొరల్
వినువారు మీరలని
మనవి చేసితిమిటుల
గని మనుప తరుణమిది
కర్షకార్తిని దీర్చరే
మంత్రులీ
కార్యంబు నూహింపరే—

పుత్తూరు ఖద్దరు దీక్ష.

పుత్తూరులోని బీడీల వ్యాపారము జేయు దా॥ కుప్పస్వామి శెట్టిగారు జాతీయ పతాకోత్సవమును, గాంధి పటమును ఉత్సవము జేయించి డా. పట్టాభిరామయ్యగారిచే జాతీయ పతాక ప్రతిష్ఠించ బడెను. పలువురు పెద్దలుపన్యసించిరి ఇదిమొదలు తన ఫ్యాక్టరీలోని పనివారలందరు ఖద్దరు ధారణ చేయవలెనని శాసించిరి. అందరు అప్పుడే ఖద్దరు వస్త్రములు తీయుచున్నారు. ఇట్టిఇతరులును ఖద్దరు ప్రోత్సాహమునకు తోడ్పడ ప్రార్థన.

— కె. యస్. పి. శెట్టి.

ఉప్పు హక్కు.

గాంధి యిర్విన్ ఒడంబడిక ప్రకారం వెనుక ప్రసాదించి మధ్యలో ప్రజలు దుర్వినియోగం జేశారనే నెపంతో తిరస్కరించబడిన ఉప్పుహక్కు తిరిగా ప్రసాదించబడింది. ప్రజలు దీనిని సద్వినియోగం చేతురుగాక.

నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం॥లుగా ప్రఖ్యాతికెంతినది. కేవలము బాధనివార్నలని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.



తలనొప్పుల మాన్పును, నాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారద్రోలును, పోట్లు పోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల యాపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

"రతిమన్మథ కేళీవిలాస్"

—○0○—

కామ వికారములచే కనులు గానకలిగిన స్త్రీలతో మితిమీరి భోగించుటచేతను, ఉష్ణాధిక్యము అయి, ఇంద్రియము పలుచనై స్వప్నస్ఖలితము, శీఘ్రస్ఖలనము కాళ్లు నడుము నొప్పులు, బలహీనము, ఆయాసము, దేహము కృశించుట, సంభోగేచ్ఛ లేకుండుట, లేక అసంతృప్తి సురతము మున్నగువాటిని ఖండించి మూత్రమునందువచ్చు యింద్రియమును అరికట్టి, నరములకు బలమునిచ్చి మంచి తేజశక్తి కలిగించి, యింద్రియమును గట్టిపరచి సురతమునందు ఆనందభరితునిగాచేసి, దేహమునకు బలము, కాంతి కండపుష్టినిచ్చి, మంచి జీర్ణశక్తిని కలిగించి రక్తశుద్ధపరచి పుంస్త్వమునిచ్చి రతియందు మన్మథక్రీడ కలిగించు గుళికరాజము యిది యొక్కటియే- వాడినచో గుణమగుపడును- బూటకపు మందులకై ధనము వ్యయపర్చుకొనకుడు. కొలదికాలము యీ ధరకు అమ్మబడును త్వరపడుడు! సీసా 1-కి 20 గుళికలకు రూ 2—0—0 లు. స్త్రీ, పురుషు లిరువురు సేవించుట మంచిగుణముకలుగును.

కావలయువారు:- వెంటనే లిఫాఫా బిళ్లలు 8 అణాలకు పంపవలెను.

రఘుపతి శర్మ,
పత్తేఖాన్‌పేట, నెల్లూరు.



నమ్మకమైన నగల వర్తకులు
గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు
చిన్న బజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి అర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కెంపులములతో నగలు తయారుచేసియివ్వబడును.

పక్షవాతానికి అమోఘమైనమందు.

ఈమందు 100 సం॥లుగా మాపెద్దలువాడి గుణాన్ని పొందిరి—
ఎంతతీవ్రమైన పక్షవాతంలోనైనా ఆశ్చర్యకరంగా గుణమిచ్చును—
మా అనుభవంలో 100 కి 90 కేసులు గుణమిచ్చింది—
మిగిలినవివరాలు ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా—

వారం మందు రు 5.

—బొమ్మా వైద్యులు.
పక్షవాత స్పెషలిస్టు,
సంతపేట, నెల్లూరు.

పోస్టుజమానుల అక్రమాలు.

పల్లెటూళ్లకు పత్రికలు సక్రమంగా అందడంలేదు.

నెల్లూరు.

నెల్లూరు పోస్టు యిలాకా కలిమిలపాడు-మిట్టు వెంకటరెడ్డిగారికి జమీన్ రైతు పత్రిక 4 వారాలుగా అందజేయలేదనీ—

మెనుబల్లి- పార్లపల్లి వెంకటరయ్య పత్రిక గూడా సక్రమంగా యివ్వడంలేదనీ, తే 1 ది పత్రిక 16 తేది చేరిందనీ, తే 8-10-37 ది పత్రిక యింతవరకు చేరలేదనీ, అసలు పత్రిక పోస్టుమాస్టరు వద్ద యిచ్చిపోతున్నారేగాని తనకు యివ్వడంలేదనీ—

కాళహస్తి.

కాళహస్తిపోస్టు యిలాకా పిడికిటుమాలవాస్తవ్యుడు కృష్ణారెడ్డిగారి పత్రిక ఆ గ్రామానికి పోస్టుమాన్ వచ్చి యివ్వడంలేదనీ, ప్రక్కగ్రామంలో యిచ్చిపోతే కొన్ని పత్రికలు మధ్యనపోగా మిగిలినమాత్రం ఎప్పుడో తనకు చేరుతున్నవనీ,

పూళ్లపాళెంపోస్టు.

పూళ్లపాళెం పోస్టుయిలాకా పాకల గ్రామస్థుడు భూనాదు అచ్చిరెడ్డిగారి పత్రికలు సక్రమంగా చేరడంలేదనీ,

సర్వేపల్లిపోస్టు.

కంటేపల్లి- కారంశెట్టి వెంకటరంగయ్యగారికి పత్రికలు సక్రమంగా చేరడంలేదనీ,

ఇందుకూరుపేటపోస్టు.

పాతూరు ఆమూలూరుకు పోస్టుజమాను సక్రమంగా రావడంలేదనీ పత్రికలు సరిగ్గా అందడంలేదనీ—

శ్రీహరికోట.

పెళ్లూరు రాఘవరెడ్డిగారికి పత్రికలు నెలకు రెండు పర్యాయములుగూడ చేరడంలేదనీ, ఇదివరకున్న పోస్టుబ్యాను దస్తగిరి సాహెబు సక్రమంగా బట్వాడీ చేసేవాడనీ తర్వాత రాబడిన మునెయ్య స్వగ్రామ కాపురస్థుడైనందున సరిగా బీటుకు రావడంలేదనీ—

సాలూరుపోస్టు.

విశాఖపట్నంజిల్లా- సాలూరుపోస్టు యిలాకా ఖయిరిపల్లె కాపురస్థుడు శ్రీ రాంభగవాన్ దాసుగారికిగూడ పత్రిక ఒకటి రెండు వారాలుమాత్రం సక్రమంగా వచ్చిందనీ తర్వాత సరిగా రావడంలేదనీ—

తోటపల్లిగూడూరు పోస్టు.

ఈదూరు గ్రామ కాపురస్థులు రావూరు సామిరెడ్డి అండ్ బ్రదర్సువారికి పత్రికలు 4-6-37 తేదికి తర్వాత 7 వారాలు పత్రిక తమకురాలేదని—

కంప్లెంటు చేయుచున్నారు. ఇట్లే విలేజి పోస్టుమేన్లు దాదాపు అన్ని చోట్ల యిదేమాదిరి అన్ని అక్రమాలు చేస్తున్నారు. పల్లెలకుపత్రికలు అందించడంలేదు. ఆయాపోస్టు మాస్టర్లకు మేముగూడ వ్రాస్తున్నాము. పైఅధికార్లు కఠినమైన ఉత్తరువులు చేయడం చాలా అవసరమనిమనవి జేస్తున్నాము.

—జమీన్ రైతు మేనేజింగ్ ఎడిటర్.

దొంగ దొరికినాడు.

నెల్లూరు పౌరుల గలభా.

యిప్పుడీ గుండుదెబ్బ దినాల్లో నెల్లూరి పౌరులకెంత గాభరా ఉండేదో అంత గాభరా కల్గిందండీ యీమధ్య నెల్లూరుటవున్లో దొంగల హడావిడి. ఆచారివీధి- మధ్వరతివారివీధి- ముంగమూరువారివీధి- ముత్తరాజువారివీధి- యీ ప్రాంతాల్లో ఒక్కప్రాణైనా నిద్రపోలేదట్టు గత 10 దినాలుగా—

ఏయింటి వద్దచూచినా దొంగలప్రస్తావనే. ఏనోటవిన్నా జంగంరెడ్డి మద్దురుమొదలు పోలీసుల చేతగానితనపు వృత్తాంతాలే!

పదేండ్ల కుర్రాడు మొదలు కాటికివృద్ధుదాక రాత్రి జాగరణాలే. రాత్రి 9 గంటలు మొదలు దుడ్డుకర్రలు- టార్చిలైట్లు- హడావిడిగా ముంగమూరు- అధ్యక్షం- ఆచారివీధుల జంక్షన్లలో సమావేశమయ్యేవి—

పోలీసువారిలో గూడా కొత్త చురుకుదనం లైలుదేరింది- సర్కిలు ఇన్‌స్పెక్టరు ప్రతిరోజూ వీధులు దర్శించి ఈ దెయ్యమయిగారి కంతా యుద్ధహుషారు యిచ్చిపొయ్యేవాడు. మునిలాల్ గూడ ఒకనాడు చంద్రుడుతో దర్శనమిచ్చి తన జవాబుదారీగూడా తీర్చుకున్నాడు. పోలీసు కానిస్టేబిల్సు మాత్రం వీధిబడికిపొయ్యే పిల్లవాడిముఖాల మాదిరి జేబిరిత్తా తమవాలాయం తీర్చుకుపోవాండ్లు పాపం!

28 తేది శనివారం రాత్రి గూడా మామూలు పహరాయిచ్చి అందరు పడుకున్నారు. ఇద్దరు గోడౌన్ గస్తీ దట్టి పంతుళ్లకు వాండ్లదుడ్డుకర్రలకు నప్పగించివారు వాటిరాత్రి దొంగల జవాబుదారీ అంతా- పాపం! కుర్రవాండ్లు ఎంతసేపని పహరా హుషారులో ఉంటారు! వీరిద్దరు ముంగమూరువీధి పడమర చివర అరుగుమీద కాబోలుకూర్చొనే పంకాపుల్లమాదిరి తూగిసట్టుంది—

అన్ని ఘడియారాల్లో 12 గంటలు కొట్టినవి. జపాను గడియారాల్కు తప్పతక్కిన గడియారాలకు అసలు నిద్రలేదుగా! ఎప్పుడు నిద్రపొయ్యే తూగు పెద్దమ్మ రంగనాయకులేగాక చన్నీళ్లు నెత్తినబడతుంటే చలికిరాత్రులంతా మేలుకోనుండే మూలస్థానేశ్వరుడు గూడా నిద్రబట్టాడు.

ఇంతలో ఆచారివీధి 11-వార్డు నెం. 25 దయింట్లో నివసించే రాజమ్మ లేచి- ఒంటికిపోను కాబోలు!- చేతలాందరుతో సందువాకిటిదగ్గర వుండే బిందెలోనీళ్లు చెంబులో పోసుకుంటున్నది. ఆచప్పుడువిన్నాడు సందుతలుపు గడియతీసివేసి లోనికివచ్చి ప్రక్క రూములో ఉండేపోరుడు. తటాలున తలుపుతీసుకొని ఆమెప్రక్కగా వెళ్లిపొయ్యాడు. తలుపుతీయగానే సందులో మరొకడున్నాడట- దీపంచేతులో ఉండికాబట్టి యిద్దర్ని చూచింది రాజమ్మ, లోనికిపరువెత్తి సుబ్బరావును లేపింది. లైటుకుమ్మంలోకి వచ్చారు. దొంగలు సందుదాటిన ఆచారివీధిలోబడి అధ్యక్షుంవారివీధి గుండా బజారుకట్టువెళ్లుతున్నారట. ఇంతలో నిక్కనీలిగి పోలీసుపహరా ఆదిక్కునుండే ఎదురొస్తున్నది. పోలీసునుజూచి తిరుక్కున్నారు వెనకకు. ఆచారివీధిలోకివచ్చి ఒకడు మాత్రం రేవూరువారి సందులో దూరాడు. మరొకడు ఏదిక్కన వెళ్లాడో దేవునికెరుక!

పోలీసువారు విజిలిచ్చే టప్పటికి అందరు మూగారు. రేవూరువారివీధిలోబడ్డారు. పోలీసువారు, వారూ, వీరు, చేరి ఒకకక్కసులో దాగుకొనుండిన ఆదొంగను పట్టుకొన్నారు. వీనిలో పట్ట్రానునుండి కాబోలు వచ్చియున్న పోలీసు ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టరు మాత్రంహుషారుగా పనిజేశాడంటారు అప్రాంతీయులు.

స్థానికసంస్థల పరిపాలనలో మార్పులు

మద్రాసురాష్ట్రి స్థానికపరిపాలనా విధానంలో క్రొత్తమార్పుల నాలోచించుటకు ఈనెల 12 వ తేదీని ప్రభుత్వ కార్యాలయములో సభ జరిగెను. శ్రీ గోపాలరెడ్డి, సుబ్బరామన్ గార్లును, రాష్ట్రపంచాయతీ బోర్డుల యూనియను అధ్యక్షుడు స్వామి గారును, రామదాసు పంతులు, రామలింగంచెట్టి, నరసింహాచేరర సత్యనారాయణ, వాడేవు విశ్వేశ్వర్లు గార్లు మున్నగు ప్రముఖులును చర్చలలో పాల్గొనిరి. సభ్యులు ఈ క్రిందినూచనలను గావించిరని తెలియుచున్నది:— ప్రతిగ్రామమునకు, లేదా కొన్ని గ్రామముల గూర్పునకు ఒక గ్రామపంచాయితీవిధిగా స్థాపించవలెను. గ్రామపరిపాలనయందు పంచాయితీకి ఎక్కువ అధికార ముండవలెను. అనగా, ప్రాథమికవిద్య, ఆరోగ్యము, వైద్యసహాయము, నీటిసప్లయి మొదలైనవి గ్రామపంచాయితీ ద్వారానే నిర్వహింపబడవలయును. వీనిపై జిల్లాబోర్డుల పెత్తనముండ కూడదు. ఇవి నేరుగా ప్రభుత్వమువారి స్పెషలు పంచాయితీల రిజిస్ట్రారు పరిపాలనక్రింద నుండవలెను. వివిధ పంచాయితీలయందు ఒకేవిధమైన కార్యనిర్వహణము జరుగుటకై సుమారొక లక్ష రాబడిగల పంచాయితీలుగలనీ డివిజనలుబోర్డుగ స్థాపింపబడవలెను. పంచాయితీలు సొంత ఓవరుసీయర్లతో గ్రామపు కట్టడములు రస్తాలు నిర్వహించుకొనవలెను. ఈ పద్ధతివలన జిల్లాబోర్డులకు రోడ్లమరమ్మతు, సెకండరీ విద్యాలయముల పరిపాలన మాత్రము మిగులును. ఇవికూడ ప్రభుత్వమువారు తీసికొన్నచో, జిల్లాబోర్డులను ఎత్తివేయవచ్చును. గ్రామ పరిపాలనావిషయములో సలహాల నొసంగుచుండుటకు జిల్లా అడ్వయిజరీ బోర్డులను స్థాపింపవచ్చును. జిల్లాలో ఇపుడున్న విద్యాసంఘములను, ఇరిగేషను సంఘములను, అడవి పంచాయితులను తీసివైచి, వాని పనులన్నియు గ్రామపంచాయితులకే ఇవ్వవలెను. గ్రామములలో వసూలుచేయబడు సెస్సులు 0-1-9 లో 0-0-8 విద్యకొరకనియు, 0-1-0 ఇతరకర్చుల కొరకనియు ప్రత్యేకించి ప్రభుత్వమువారు పంచాయితీల కివ్వవలెను. ల్యాండు రివెన్యూ రాబడినుండి మరియొక 0-1-0 భాగము పంచాయితీల కొసగవలెను.

ఒకనాడు 18 వేల కేసుల విచారణ.

పూజా సెలవుల తర్వాత ఒకేనాడు పోలీసు కోర్టులన్నింటిలో 18 వేల కేసులు విచారణ జరిగినవట.

ఈదొంగమాత్రం తనది బుచ్చి అనీ, యానాది వాడినని చెప్పాడట—

వీడి పుట్టు పూర్వోత్తరాలు విచారించి వ్రాస్తాను—

ఒకమాట:—రాజమ్మ నివసించుయింటి వెరడు ప్రక్కచూస్తే అప్రాంతమే ప్రతిరాత్రి యీదొంగలకు నిలయమనిపిస్తుంది. చాలా యిండ్లకు అదివెరడు. ఎంతమంది రాత్రిపూట ఏంచేసినా దిక్కు దివాణంలేదు. అక్కడనుండి నాల్గువీధులకు సంచరించడానికి కావలసినంత వీలుంది. పోలీసువారు దీన్ని చిక్కగించారో లేదో?

—అన్వేషి.

"వసంత" తలంటుతైలము.



ఇది పచ్చిమూలికలతోను దుంపలతోను తయారు చేయబడినది. ఎక్కువ భాగం బాదం నూనె చేరియున్నది. పైత్యాయిదు మొదలగు జ్వరములకు తలకు రాచిన వెంటనే అత్యధిక వెంపరేదనను తగ్గించును. ముఖ్యముగ మెదడుకోపములను నివారించును. చత్వారము, కండ్లనీరు కారుట, మంటలు, ఎరుపుతిరుగుట, ఎండవేడకలుగుట, పుసులుకట్టుట దినములవాటి తలనొప్పి, మాడుపోటు, శరీర తాపము, తత్సంబంధమైన ఉడుకు పిత్త మైకము, మొదలగు వ్యాధులకు దివ్యౌషధము. అనేక యోగ్యతాపత్రములు కలవు.

8 ఔన్సుల తైలముగల సీసా 1 కి రు 1-0-0
2 ఔన్సుల శాంపిల్ సీసా 1 కి రు 0-4-0

నందం కేశవులు,
బావు కాలవీధి, నెల్లూరు.

అద్భుత ప్రశ్న.

భూత భవిష్యత్ వర్తమానముల గూర్చి మానవులు ఊహించ సాధ్యంగాని విధంగా ప్రశ్నలు చెప్పబడును.

ప్రశ్నలు వ్రాసి పీటక్రింద పెట్టి పైన స్టాంపులేముపెట్టి దానిలోని ఫలితాలను ప్రశ్న కోరేవారు తెచ్చే కాగితాలు ఆఫీసులో ముంచబడును. వెంటనే సమాధానాలు వాటంతట అవి ఆ కాకితంమీద వ్రాసియుండును.

ఇది ఎటువంటిగారడీ కాదు, కనికట్టుగాదు, ఇంద్రజాలంగాదు.

5 ప్రశ్నలకు— రు 1—9—0
పోస్టులోగూడా కోరవచ్చును.

కె. రామయ్య
జమీన్ రైతు ఆఫీసు, నెల్లూరు.

వ్రణ చికిత్స

ఆపరేషన్ అక్కరలేదు.

సమస్తవ్రణములకు ఆపరేషన్ అక్కరలేకనే చికిత్స చేయబడును. సమస్త నేత్రవ్యాధులకు కాటుకలు వేయబడును. పేదలకు ఉచితము.

నందం కేశవులు,
బావు కాలవీధి, నెల్లూరు.

వెంకటగిరిలో

పట్టాభిషేకమా? పట్టాట్రాన్స్ఫరా?

—ంంం—

వెలమగోత్రోద్భవులు అంతా తెలిసిన (కర్తవ్య) రాజాగారికి వెంకటగిరిలో పట్టాభిషేకం జరిగింది. రాజ్యంలేని- అధికారంలేని ఒక జమీందారుకు తంత్రీకవనంతరం ఆస్తికివారసుడైన కొత్తహక్కుదారునికి కొత్తవారు (శ్రీ కళెక్టరు గారువారు) పట్టాఋమార్పు యిూయనపేర చేయటం శాస్త్రోక్తంగా పట్టాభిషేకమౌతుందా? మనజిల్లాలో చాలామంది 8,4 గ్రామాలుగల చిన్నజమీందార్లు హక్కుపొందటం పట్టాభిషేకం అనిపించుకొంటుందా? లేదు- ఎక్కువఖర్చుచేసినారు చాలా జనం వచ్చినారు అంటే- యిక్కడ రెడ్ల పెండ్లిండ్లకు ఎన్నటికి జనంరాలేదు- అన్నదానం జరుగలేదు. ఏమూరేగింపులు కాలేదు? రాజాధిరాజులకు అప్పులిచ్చే దర్బాంగరాజు (వీరుపాలుకు 1½ కోటి వడ్డీనందలిచ్చే జమీందారే-రాజా గాదు.) ఇంకా వైభవంగా చేసుకొంటారేమో! కాబట్టి లష్కరాధికారి ఆస్తికివారసుడైనదానికి వెంకటగిరి ఉత్సవాలకు పేరులోగాని, కార్యవిధానంలో గాని భేదంవుండదు. ఇక ఎక్కువలుంటే వ్యక్తిగతాలే!

మేము పట్టాభిషేకం అనుకొంటాం- ఏమేమి? అంటారేమో, వెనకటికి నెల్లూరుతాలూకాలో ఒకరెడ్డిగారు 'మాంధాత' అనుకొని కిరీటం చేయించుకొని, నెత్తినబెట్టుకొని వూరేగినాడంట- వారిదేమన్నారు?

* * *

అసలు యిూతంతంగాలే యిూదినాలలో వింత అన్నారు గొప్పవారంతా. మహాకవి బెర్నార్డ్‌షా వివరించిపోరాదేగాదు యిూతంతును. ఇక పెద్ద భూస్వామి (ల్యాండుహోల్డర్) కచ్చడెట్టి ఇవి చేసినాడంటే విశేషంగా డబ్బు తగులవేసి పెండ్లికంటే విశేషం కాజాలదు. ఈవిజయదశమి పట్టాభిషేకం బొమ్మలకొలువుదినాల కోలాహలంలో వచ్చినదిగాబట్టి వెంకటగిరిఉత్సవాన్ని సరిసమైన బొమ్మలకొలువందాం. ఎందరు రాజులు కోళ్లపెండ్లిండ్లకు- పిల్లుల సమర్తలకు డబ్బు వెచ్చించి వుత్సవాలు చేయలేదు? పాంతపత్రికలు పాంతజనం పొగడగానే ఎక్కువవిలువ చేకూరుతుందా?

* * *

సర్వజ్ఞకుమారులకు పాతమంత్రి బొబ్బిలి రంగారాయుడు పట్టాకర్తయిన్నీ, వీరు జణుచు మహాకవితో వుచ్చుకొన్నారట! ఇదీ ఒక విశేషమైతే వీరిపెండ్లిసమయాలలో వెచర్ల అనే మాలవారింట తలంబ్రాల బియ్యం తీసుకోవడంకూడా చూడ మోజైనదేగదా! ఒక్కొక్కింటికి ఒక్కొక్క ఆచారము. దీనిలో జమీ ప్రజల కేమి లాభం. బ్రాహ్మణుల మంత్రాలు అన్నం పెడతవా?

* * *

కొత్తరాజాగారు (ఇంకా మహారాజా బిరుదమురాలేదు- కాంగ్రెసుమూక హడావిడిలో ఎప్పుడువస్తుందో తెలియదు) జమీ కుర్చీపై (వీళ్ళ నగరిపిల్లకాయల భాషలో సింహాసనమంటారు) కూర్చొంటూ యిట్లా వుపన్యసించారు:- "నాకు యిూదినం జరిగిన యిూమహోత్సవమును- మాతండ్రిగారు సజీవులైయున్న చూచి ఎట్లా సంతోషించుదురో "కదా" అని వారంటే కొంతం దుకు యిూతిరకళ్లేం?

* * *

వెనుకటి ఒక గంగాభాగీరథీ సమానురాలు ఆయమ్మకర్మకు మనిషికొరకు "మాయింటి ఆయనవుంటే కష్టంలేకుండా మంగళిని ఆయనే తీసుకొనివచ్చేవారు" అని కన్నీళ్లు పెట్టుకొన్నదట! అమంగళము ప్రతిహతమగుగాక!!

* * *

ముందటి పాతదినాలలో ఒకధర్మరాజు బహుమతి తీసుకొని "యాచకుడాయని త్యాగము గోమలకేగాక కట్టుకోకలకగునా? వెలమగోత్రమందున నీవుడు జన్మించి కులము నీవుగా చెప్ప" అని వక్కాణించినాడట! యిప్పుడుగూడ ఆయిలేవా కొత్తకు లాగరా ఆధరితీని? [మాటలోమాట- యీపద్యం చాటుపద్యరత్నాకరంలో అచ్చుపడినందుకు వెలగోపిల్లకాయలకు కొందరికి కోపంగా వున్నదట!] ఈసేవచాపురాణను మున్న చాలామంది కవులకు పండితులకు పారితోషకాలు యిచ్చినారట! వీరువ్రాసిన పద్యాలలో ఆరింటకవిటలపలుగాని, ముఖ్యంగా శార్దూల శతకపు "కా"గాని లేకుండా చూడాలని సంస్థానపువాన్ని మిక్కిలిగా ప్రార్థిస్తున్నాను.

* * *

ఈమధ్య సీమలో ఒకధనికుడైన వడ్డీవ్యాపారి ఒకవీలు వ్రాసినాడు. అందులో పిసినారితనం మాని చాలా వుదారంగా దానాలు చేసినాడు. అందులో ముఖ్యమైనవి కొన్ని: తనదగ్గర పనివారికి 6 ఏండ్లనుండివున్న ప్రతివానికి 6 వేలు (ఒక్కడూ సంవత్సరమునైన నిలువలేదు); తన్ను చిన్నప్పుడు చాకిన ముసలామెకు లక్ష. (ఆమె చనిపోయి 10 ఏండ్లుఅయినది); చదువుచెప్పిన గురువుకొమారునికి 10 వేలు (గురువుకుండేది కూతురే); ... ఇట్లా ఏవేవో వుదారంచూపినాడట! ఇట్లకే వున్నది రాజాగారి 3 లక్షల త్రోవుకు!

తోసివేసేది ఎవి పారితోషికాలు! అందులో కొందరివారికే! పట్టాభిషేకంలు సమీపయంగూడ వీరికొకటిగా వూదరకు మరొకటిగా కురుస్తున్నది. వచ్చినవారికైనా ఏమైనా కలిగ్నేంటే పేరే! గాలికిబోయ్యే పేలపిండికి రామార్పణం అనటం మాటల డాబేగదా!

* * *

ఎట్లాయైతేనేం వచ్చినజనం అన్నానికిమాడినా, రాణిగారు కొన్ని అసందర్భాలవల్ల కొంతకార్యక్రమంలో పాల్గొనకపోయినా పట్టాట్రాన్స్ఫర్ సక్రమంగా జరిగింది.

—ప్రేషకుడు.

బొబ్బిలి, శిరిపురం, కింతలి వగైరా ఎస్టేట్ల జమీందారీ గ్రామోద్యోగీయులసభ.

మంతిన గ్రామంలో తే 31-10-37 ది ఉదయం 9 గంటలకు శ్రీయుత పసుమర్తి వీరభద్రస్వామి, బి. ఏ., ఎమ్. ఎల్. సి. ఛేర్మన్ విజయనగరం మున్సిపల్ కవున్సిల్ వారి అధిపత్యమున చిరకాలం నుంచి గ్రామోద్యోగీయులకున్న వారసత్వపు హక్కులను రద్దుచేయుటకు గాని లేక వారికి యిచ్చుటగురించి గాని అభిప్రాయములు ప్రభుత్వమువారు కోరినారుగనుక సదరుహాంశము చర్చించుటకు సభ జరుపబడును. గనుక గ్రామోద్యోగీయులు గ్రామపెద్దలతోసహా తప్పక దయచేయమని కోరుచున్నాము.

కె. వి. భాస్కరరావు,
కార్యదర్శి.

హాసన్‌బాదా-

రైతుల ఆర్తనాదము.

కపిలేశ్వరపురం జమీందారుగారి
హాయాములో.

---

40 సం॥ క్రితం ఈగ్రామం బందరు నవాబుగారగు మలేమాహా అలీగాహాగారి అగ్రహారం. "సతిగ్రియాహాం" సదరు నవాబుగారు బందరు కాపురస్తులగు తాతిపల్లి పురుషోత్తంగార్కి హ్యాభీనపు తనఖాయిచ్చిరి. సతిగ్రియాహాం ఎవరికి ఇవ్వబడెనో వారికుటుంబమునుండి యితరులకు చెందగానే జిరాయితీగా మారును. అందుచే భూమి యావత్తు జిరాయితీగా మార్చబడెను. కోర్టువేలంలో శ్రీ కపిలేశ్వరపురం (తూ.గో.జిల్లా) జమీందారుగారు 800 ఎకరముల భూమి 175 వేల రూ॥లకు పాడిరి. పల్లిహ్య పకేటుఖర్చులు కలుపుకుంటే ఎకరమునకు రు 600 లు అయింది అనుకుందాం. శ్రీ వారి ఆధీనమయ్యేటప్పటికి ఎకరము 1 కి రు 10 లు లగాయితు రు 20 ల వరకు శిస్తు యిచ్చుచుండెడివారు. జమీందారుగారు అర్థశాస్త్రమును, రాజనీతిశాస్త్రమును, అనుభవజ్ఞానమును ఉపయోగించి మామూలుగా షాహుకారులు లంచేయుచున్న 15% 18% వడ్డీ ఈ పెట్టుబడిమీద ఏవిధముగ వచ్చునాయని ఆలోచించి రైతులందరిని పిలచి "చేటివరకు గుత్తదార్లు గడచింది. కాని యికముందు హాంహాను" అని సెలవిచ్చిరి. రైతు లావేదనలపులకు ఏమియు లెక్కచేయక పోవుటచే కాళ్లబేరానకు తిరిగెను. 10 సం॥ల వరకు మాకేయిస్తాను. ఎకరము 1 కి రూ 30 లు కట్టుకోండి" అన్నారు. రైతులువిమియు మెత్తబడలేదు. శ్రీవారు వకిలు ల్యఖ్ హాయాము సంపత్తి యియ్యగలగుట లేక ఏజెంటును భూ కుస్తీగా ఉపయోగించి ఏకోన్నివిధముగ అమాయకులగు రైతులను వలలో వేసుకొని మచ్చపెట్టి మాయచేసి పతి సంవత్సరములున్నది సి. కపాలంకు ముచ్చలికాలు వ్రాయించుకున్నారు. అవాటే హాసన్‌బాదా రైతులకు శనిమహాదశ ప్రకటించింది. కాలగతి మారింది. క్షామ ప్రారంభించింది. దరిద్రదేవత ఆవరించింది. ప్రేతకళ వచ్చింది.

సంవత్సరము గడచింది. భూమివిడుదల యిస్తారా లేక ఎకరము 1 కి 11 బస్తాలు యిస్తారా? అని హుంకం వచ్చింది. రైతుల కాళ్లుగల్లబడ్డాయి. ఈ యిళ్లలో పడిపోలడముచేతను, ఇతరుల భూములు ఏమియు లేకపోవడముచేతను, గ్రామంవదలి వల్లెకపోలేక హోరెత ఆజ్ఞను అంగీకరించవలసివచ్చెను. ఆనాటినుండి యీ ముక్తాలు దినదినాభివృద్ధిచెంది నేటికి పెద్దా, పాల్లలేని పెద్దరకధాన్యం ఎకరము 1 కి 15 బస్తాలు (బస్తా 1 కి 168 పౌ॥లు) రైతు స్వంతఖర్చుల మీద శ్రీవారికొట్టులో పోయవలసినగతి పట్టింది. అలాగైనదా ఏకపాలు ముచ్చలికాలే చేలు తాగా పరమ్మత్తు చేసుకుందామంటే వచ్చేఏటికి ఇస్తారో, ఇవ్వరో నమ్మకమేమంది. ఇచ్చినదా ఒకబస్తా వెచ్చ ఇప్పించిందుకు జమీందారుగారి గుమస్తాకు కట్నం తప్పదు. పండినా ఎండినా ముక్తా తప్పదు. బకాయిపడితే మామూలుతీరుకు ఉండనేఉంది. ఇతర జమీందార్లవలె వీరు బకాయిలు ఎక్కువగా ఉంచరు. అంటే వదలివేస్తారని కాదు. వదలిశేస్తారన్నమాట జమీందారుగారి నిఘంటువులో ఉండకదూ! ఎప్పటికప్పుడు దావాలుచేసి వసూలుచేస్తారన్నమాట.

—ఒక విలేఖరి.



స్టవ్ బీడీ

ఒకసారి పీల్చి పొగాకువందలి సువాసన గమని పుడు.


చేతిపనుల వర్తకరహస్యబోధిని

50 రూపాయలనుండి 500 రూపాయలవరకు
నెలకు సంపాదింపవచ్చును.



ఈ పుస్తకములో అనేక విధములైన సబ్బు దినుసులు, సెంట్లు, అత్తరు, వెంట్రుకలకు నుపయోగమగు తైలములు, హేరాయిలును పప్పర్‌మెంటు, వార్నిష్, వర్ణములు, లక్కకోవులు వన్నెలు, మర్కట్స్, ఎరేటెడ్ వాటర్స్, మైనపు వత్తులు, కర్పూరం, అద్దము, మరియు సీరా దినుసులు, గిల్టు యిచ్చేవిధము, చాయ చేయువిధము, రంగులు బేన్‌లయిట్ కస్తూరి, తాటి బెల్లం, రొట్టి, బిస్కెట్టు, లేస, ఐస్ క్రీము, బలపం, బూట్ పాలిష్, ఉదక్కూలాం, ఓమంవాటర్ అగ్గిపుల్లలు, కాగితము, సిన్నాలు, పల్లపొడి, తేవ్యాము, తైలము, మాత్రలు పోటోగ్రాఫు, తైలము ... ఆనేకచేతిపనుల యంత్ర సంబంధము నభిలషించు సాధారణముగ సులభముగ ... తయారుచేయు ... 400 ... పెద్దపుస్తకము. వెల రు 1. పోష్టుఖర్చులు అ. 5.

చేతిపనుల వ్యాపార సలహా



మహారాజ పుస్తకాల
12, ... 18 ... మద్రాసు.

జమీన్ రైతు



వివిధ వార్తలు.

ఇండియాను జార్జి సార్వభౌముడు రాకోరుట.

26 తేదిన ఇంగ్లండులో పార్లమెంటుసభను జార్జిసార్వభౌముడు ప్రారంభించుచు భారతదేశ సామ్రాజ్యమును సందర్శించుటకు అవకాశమిప్పు డేర్పడునోయని అత్యుత్సాహముగ నున్నాడని తెలిపెను.

* * *

అండమాను ఖైదీల అపాయస్థితి.

అండమానునుండి 6 గ్గురు ఖైదీలను రప్పించి తేజపూరు చెరసాలలో నుంచిరి. వారునిరసన దీక్ష ప్రారంభించిరనియు 8 గ్గురులో ఒకరు అపాయస్థితిలో నున్నారనీ—

* * *

32 వీసెల బంగారం.

ఇద్దరు మార్వాండీలు 4 మణుగుల బంగారంతో మక్కాయాత్ర చేస్తుండగా కాశ్మీరంలో పట్టుబడ్డారు. వీరితో మరి నలుగురు లక్షరూపాయల బంగారంతో యాత్ర సాగించారట. తక్కిన వారింకా పట్టుబడలేదు.

* * *

జమీందారుల సభ.

సంయుక్త రాష్ట్రంలో గుండెగల గోవింద వల్లభపంతు ప్రధానామాత్యులుగానుండి జమీన్ రైతులకు కొన్ని సౌకర్యాలు కలిగించ బోతున్నారు కమిటీలు వేసి విచారణచేయకనే—

అక్కడి జమీందార్లంతా కలబలుక్కొని 29—30 తేదులలో బరదారీయందు సభచేసి జవరి శాసనసభలో చర్చకురానున్న టౌడ్ రేంటుఆక్టు- ఆగ్రా టెనెన్సీఆక్టును గూర్చి చర్చిస్తారట—

మద్రాసురాజధానిలో జమీందారులు నిబ్బరంగా నిదరపోతున్నారు- రైతులుమాత్రం భయభ్రాంతులై దిగులు పడిచూస్తున్నారు—

* * *

రైతుసహాయం బిల్లు

సంయుక్తరాష్ట్రీ చట్టసభ 21 తేది కాడి క్రింది శాసనసభ వారామోదించిన రైతుసహాయ చట్ట సవరణబిల్లు నామోదించి చట్టంచేసిరి.

మారటోరియంబిల్లు చర్చజరుగుచున్నది.

* * *

గాంధిగారి విద్యావిధానము.

వార్ధాను అన్నిరాష్ట్రాల విద్యా మంత్రులు ఇతరులువచ్చారు. గాంధీగారి సన్నిధానంలో 21 తేది కూడారు. మహాత్ముని తన స్వయం పోషక ప్రాథమిక విద్యావిధానాన్ని వెలిబెట్టారు. కమిటీవారొక విధానాన్ని తయారు చేశారట.

* * *

చందబలీలపురభ్ధ హిందూపాఠశాల నొకదాని నిర్మించుటకు ఒరిస్సాప్రభుత్వము నిశ్చయించెనని తెలియుచున్నది.

* * *

గా॥ రాజగోపాలాచారిని గురించి బెంగాలు కా॥ సోషలిస్టుపార్టీ తీర్మానం

25 తేదిన బెంగాలు కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారు గావించిన బహిరంగసభలో బాట్లీవాలా గారిని వెంటనే విడుదల చేయవలెననియు, యీఅరెస్టు విషయమున ప్రధానమంత్రి గా॥ సి. రాజగోపాలాచారిగారు సంజాయిషీ యివ్వవలెనని భారత కాంగ్రెసు కార్యసంఘమువారు కోరవలెనను తీర్మానములు ఆమోదింపబడెను.

* * *

ప్రధానమంత్రికి జబ్బు.

రాజగోపాలచారిగారికి జలుబు ఇన్ఫ్లూయంజా జ్వరము వదల వీలులేదన్నాడు. డాక్టరు రాజన్ మంత్రి కలకత్తాప్రయాణం నిల్చిపోయింది. ఈసోషలిస్టులంతా కలకత్తాలో ఎవరికోరకు లాడతారో చూద్దాం.

* * *

బెంగాలు మహమ్మదీయులు కాంగ్రెసులో చేరనుండుట

బెంగాలులో పలుకుబడిగల మహమ్మదీయులలో అనేకులు కాంగ్రెసులో చేరెదరని తెలియుచున్నది. ఈ కార్యక్రమంలో నాయకత్వం ఒక గొప్పమహమ్మదీయ జమీందారు వహించుచున్నాడట.

* * *

అప్పులపై 100 కి 5 వడ్డీకి మించకూడదు.

24 తేదిన జరిగిన మద్రాసు ప్రావిన్షియల్ కో ఆపరేటివ్ సమావేశమున ల్యాండు మార్టుగేజి బ్యాంకులలో 100 కి 5 కన్న యెక్కువవడ్డీ తీసుకొనరాదని తీర్మానము గావింపబడెను.

* * *

విభజింపబడిన జిల్లాబోర్డుల కలియిక

విభజింపబడిన జిల్లాబోర్డులను మరల కలిపివేయు విషయమును గురించి ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

* * *

బందరు జిల్లాబోర్డునుగురించి కంప్లెయింట్లు

బందరు జిల్లాబోర్డు పరిపాలన సక్రమంగా జరుగక అత్యాచారాలతో నిండియున్నదని పలువురు ప్రముఖులు మంత్రిగారికి గతశనివారం తెలిపిరనియు, ఆబోర్డు వ్యవహారములగురించి ప్రభుత్వ విచారణ జరుపబడుననియు తెలియుచున్నది.

* * *

ఒకరికి అనుకూలముగా కోర్టువారు డిక్రీయొసంగినతర్వాత పొలమును స్వాధీనపరచుకొనుటకు ఒక జమీందారు భూతభూతా వెళ్లెను. ప్రతికక్షిఅగు జమీందారుకూడ వెళ్లెను. కలహము జరిగి యిద్దరు జమీందారులను రైతులు చంపివేసిరని తెలియుచున్నది.

మంతెన మహాసభలు.

ద॥ పాలకొండ తాలూకా రైతుమహాసభ గ్రామోద్యోగియుల మహాసభ 31 తేదిన మంతిన గ్రామంలో జరుగును.

గ్రామోద్యోగియుల మహాసభాధ్యక్షులు-విజయనగరం మునిసిపల్ ఛేర్మన్ శ్రీయుత పసుపర్తి వీరభద్రస్వామిగారు యం.యల్.సి., సభాప్రారంభకులు శ్రీయుత పూసపాటి లక్ష్మీనరసింహరాజాగారు యం.యల్.ఎ.

రైతు మహాసభాధ్యక్షులు- శ్రీయుత ఎల్లమహంతి వెంకటప్పల భాస్కరరావు పట్నాయక్ మహాశయోగారు యం. యల్. ఎ., సభాప్రారంభకులు- శ్రీయుత కరుణాకరం సుబ్బారావు పంతులుగారు బి. ఎ., యం. యల్. ఎ.

వ.రా:— ఈసభలకు దయచేయు ప్రేక్షక ప్రతినిధులు, పాం దూ రు రైలుస్టేషనులో దిగి 4 మైళ్ల దూరములోయున్న మంతిన గ్రామమునకు దయచేయవలెను. బసలు, భోజనములు రైలుస్టేషను నుంచి మంతిన గ్రామమునకు బండ్లు ఆహ్వానసంఘమువారు సప్లయిచేయుదురని మనవి చేయుచున్నాము.

—మంతిన కాంగ్రెసుసంఘము.

పర్లాకిమిడి వార్తలు.

ఈనెల 22 తేది జరిగిన మునిసిపల్ ఎన్నికలలో ప్రజలను భయపెట్టి ఆత్మవిరుద్ధముగా తమ పక్షమునకే ఛలవంతముగా ఓటు వేయించుకొనిన జమీందారీ నిరంకుశత్వ జులుంను, 24 వ తేదీని పట్టణ కాంగ్రెసు అధ్యక్షులగు పోకల సత్యనారాయణ గారిల్లు కాలిపోవుట మున్నగువానిని క్రోడీకరించుచు 18 పేజీల భోగట్టా ఒరిస్సా ప్రభుత్వమునకు రిపోర్టుపంపబడెను.

—ఒక విలేఖరి.

చిత్తూరు బార్ అసోసియేషన్ వారు అక్టోబరు 21 తేది సమావేశమై మారటోరియం బిల్లునుగూర్చి తమ అభిప్రాయములను సూచించుటకుగాను రైతుల ఋణ నివారణోపాయముల నారయుటకును సి. దొరస్వామయ్యంగారు పి. యస్. రామచంద్రన్ వి. వెంకటసుబ్బయ్య, ఇ. చెంగల్ రావు, సి. జయరామయ్యర్ మొదలగు సభ్యులుగల ఒక కమిటీని నియమించిరి.

* * *

అఖిలభారత హిందూ రాజకీయసభవారు కాంగ్రెసులో చేరుటకును స్వాతంత్ర్యము కొరకు పోరాడుటకును నిర్ణయించిరి.

నెల్లూరు పురజనులకు హెచ్చరిక.

ఆరోగ్యశాఖను గురించి పౌరులు పంపుకొను రిపోర్టులు ఆలస్యముగా చేరుటచే అవసరచర్య వెంటనే గైకొనుటకు వీలులేక ఆలస్యమగుచుండుట వలన త్వరితముగ సౌకర్యము కలిగించుటకు ప్రతిమునిసిపల్ బాలుర పాఠశాల యందును, ఆసుపత్రులయందును, మునిసిపల్ హెల్తుఆఫీసరు వారి ఆఫీసునొద్దను కంప్లెయింటు పుస్తకములు వుంచబడి యున్నవి. ఆరోగ్య శాఖకు సంబంధించిన కంప్లెయింటులు పౌరులు అందు వ్రాసినచో అవసరచర్య వెంటనే గైకొనబడును. ప్రత్యేక అర్జీలు అవసరములేదు.

ఎ. సి. సుబ్బారెడ్డి.

మునిసిపల్ ఛేర్మన్

నోటీసు

యిందువలన యావన్మందికి తెలియ జేయడమేమనగా నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రారులోచేర్ని నెల్లూరు 1 డివిజను 17వ పట్టాదాఖలా కోరు మాగాణి సర్వే నెం 267/2రు యు 2-86 సెంట్లలో టవున్ ప్లానింగుస్కీము ప్రకారం వేదంతితారామయ్య వగైరా అలాట్రూవు చేయించిన యిండ్ల నివేశనములలో నెం. 14 ప్లాటులో, లోగా అప్పదాసుఆదినారాయణయ్యగారికి వారువిక్రయించిన భూమిగాక నిల్వనిస్తీర్ణములో వుత్తరపు వైపున సుమారు 14 అంకణాల పదునాలుగుఅంకణములు మాలో కాకుటూరుశివరామయ్యగారికిన్నీ నిలవభూమిని మాలో కంచేపల్లి హనుమంతయ్య గారికిన్నీ అంకణం 15 రు9-0-0లు తొమ్మిది రూపాయల చొప్పున విక్రయించునట్లు వేదంతితారామయ్య వగైరాల తరఫున వేదం వెంకటసుబ్బయ్య తే26-10-37ది మాతో ఏర్పాటు చేసుకొని యేర్పాటు ప్రకారం మాలో కాకుటూరు శివరామయ్యవద్ద రు 10-0-0 పది రూపాయలున్నూ కంచేపల్లి హనుమంతయ్యవద్ద రు20-0-0లు యిరవై రూపాయలున్నూ విక్రయ ధనములోకి చెల్లుగా సంచకారముగా తీసికొని భూమిని మాస్వాధీనము చేసినాడు. ఆప్రకారం భూమిమాస్వాధీనములో వున్నది. మరిన్ని యింకను సంబంధించిన యావత్తు విషయములున్నూ నెల్లూరు జాయింటు సబ్ రిజిస్ట్రారువారికి వ్రాతమూలకముగా తెలియ పరచి యున్నాము.

కాకుటూరు శివరామయ్య,

కంచేపల్లి హనుమంతయ్య.



Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, 92 Danduvari St, Nellore.